నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం | ఆగష్టు 30, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్సీని కలిసిన సీపీఐ(ఎం) సౌత్ కమిటీ..



నవతెలంగాణ-ధూల్ పేట్

ఎమ్మెల్సీగా ఎన్నికైన సియాసత్ న్యూస్ ఎడిటర్ జనాబ్ ఆమిర్ అలీ ఖాన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సీపీఐ(ఎం) పార్టీ సౌత్ జిల్లా కమిటీ కార్యదర్శి మహ్మద్ అబ్బాస్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.విఠల్, పి.నాగేశ్వర్, ఎం. మీనా నాయకులు అబ్దుల్ సత్తార్, శ్రవణ్ కుమార్ తదితరులు..

నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు కృషి

- ఉస్మానియా దంత వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎస్ యాదవ్

నవతెలంగాణ-ధూల్ పేట్

నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తానని ఉస్మానియా ప్రభుత్వ దంత వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎస్ యాదవ్ అన్నారు. ఆస్పత్రి ప్రిన్సిపల్‌గా నూతనంగా నియమితులయ్యారు. ప్రస్తుతం దంత వైద్య కళాశాల కన్జర్వేటివ్ విభాగాధిపతిగా ఉన్న ఆయన ఇదే ఆస్పత్రిలో గత మూడు దశాబ్దాలుగా విధులు నిర్వర్తిస్తున్నారు. సీనియర్ ప్రొఫెసర్ వైద్యసేవలు అందిస్తున్న ఆయనను అదే దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ.. దంత సంబంధిత సమస్యలతో ఆస్పత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే దంత సేవలు అందిస్తున్న పెద్దాస్పత్రిగా ప్రఖ్యాతిగాంచిన ఉస్మానియా దంత వైద్య కళాశాలలో బీడీఎస్, ఎండీఎస్ వైద్య విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు వీలుగా చర్యలు తీసుకుంటామన్నారు.

దేవాలయాన్ని పున:నిర్మించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ధూల్‌పేట్



అమ్మవారి విగ్రహాల ధ్వంసం కేసులో నిందితులను కఠినంగా శిక్షించడం తో పాటు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ గాజుల అంజయ్య, మాజీ చైర్మన్ రాకేష్ తివారీతో కలిసి డిమాండ్ చేశారు. రక్షా పురంలో విగ్రహాలు ధ్వంసం అయిన దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ సంఘటనపై దేవాదాయ శాఖ వెంటనే స్పందించి దేవాలయాన్ని పున:నిర్మాణం చేయాలని కోరారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పాతబస్తీ లోని అమ్మవారి దేవాలయాల వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి సంఘటనలకు పాల్పడిన నిందితులను చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తే.. రాబోయే రోజుల్లో మరెవరు చేయకుండా ఉండేందుకు అవకాశాలుంటాయన్నారు. రాజకీయ ఒత్తిడులకు తలొగ్గకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డిని కోరారు.

అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహెూత్సవం



నవతెలంగాణ-అంబర్‌పేట

రంగు సతీష్ గౌడ్ జ్యోతి దంపతులు అంబర్‌పేట మున్సిపల్ కాలనీలోని నివాసంలో అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహెూత్స వం నిర్వహించారు. ఉదయం గణపతి హెూమం నిర్వహించిన పురోహితులు తీర్థ ప్రసాదాలను బంధువులు, భక్తులకు, రాజకీయ పార్టీ నాయకులకు అందజే శారు. ఈ సందర్భంగా హరి హర భజన మండలి జి.కార్తీక్ గౌడ్ భజన బృందం, భజనలతో, గాత్రాలతో అందరినీ ఆలరించారు.

కేంద్ర ప్రభుత్వం కుట్రవల్లే కవిత అరెస్ట్

- అంబర్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట



కేంద్ర ప్రభుత్వం బీజేపీ కుట్రవల్లనే ఎమ్మెల్సీ కవిత అక్రమంగా అరెస్టు చేయ బడ్డారని బీఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్సీ కవిత నివాసంలో జైలు నుంచి విడుదలైన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందించాలి

- గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందించాలని కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. గురువారం గాంధీనగర్ డివిజన్‌లో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని జవహర్ నగర్‌లో ఇటీవలే ప్రారంభించుకున్న వరదనీటి పైప్‌లైన్ పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సుదర్శన్ 35 ఎంఎం థియేటర్ వద్ద చాలా రోజులుగా పేరుకుపోయిన మట్టి చెత్తాచెదారాన్ని తొలగించాల్సిందిగా థియేటర్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి మేరకు ఆ ప్రాంతంలో సందర్శించి వెంటనే పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ప్రజా సమస్యలను ప్రజల్లో ఉండి పరిష్కరించాలి తప్ప ప్రచారాలతో కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గీత, అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్, సిబ్బంది బీజేపీ నాయకులు సాయి కుమార్, ఆనంద్ రావు,అరుణ్ కుమార్,దినేష్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి


నవతెలంగాణ-అంబర్‌పేట



ఇంటర్మీడియట్ బోర్డు నుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండా ఫీజుల దోపిడే ఏకైక లక్ష్యంగా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న నారాయణ, చైతన్య రిసోనేన్స్, శ్రీ గాయత్రి వంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలను తీసుకోవాలని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న విద్యాసంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో స్పష్టం చేయాలని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో 'హైడ్రా' పేరుమీద ఎలాగైతే అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారో, నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై కూడా అదేవిధమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల అధినేతలు కేవలం సంపాదనే లక్ష్యంగా విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తున్నారని, కానీ విద్యా ప్రమాణాలను మాత్రం తుంగలో తొక్కుతున్నారని ఆయన దుయ్యబట్టారు. విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చని విద్యాసంస్థలపై సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విద్యార్థుల, తల్లిదండ్రులపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే హైడ్రా మాదిరిగా ఒక కమిషన్ ఏర్పాటు చేసి అక్రమ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం కూడా కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకుంటానని లోపాయికారీ ఒప్పందం చేసుకొని కోట్ల రూపాయల దండుకున్నారని ఈ ప్రభుత్వమైనా చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నామన్నారు.

డెంగ్యూ నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

- ఎం.ఏ అండ్ యూ.డీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నియంత్రించడానికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఎం.ఏ అండ్ యూ.డీ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ అధికారులు, జిల్లా కలెక్టర్, జోనల్, డిప్యూటీ కమిషనర్లు, చీఫ్ మెడికల్ ఆఫీసర్‌లు, సీనియర్ ఎంటమాలజీ, ఏఎం హెచ్‌ఓలు, తహశీల్దార్‌లు, అసిస్టెంట్ ఎంటమాజిస్ట్‌లు చేపట్టాల్సిన కార్యాచరణపై దిశ నిర్దేశం చేశారు. డెంగ్యూ పాజిటివ్ కేసులన్నింటినీ తనిఖీ చేయాలని, ప్రతి రోజు బస్తీ దవాఖానాలను, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించాలని జోనల్ కమిషనర్లు డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా, ఇతర విక్టర్ ద్వారా వ్యాపించే వ్యాధులను క్రమం తప్పకుండా డీసీలు, ఎస్ఈలు, ఏఈలతో సమీక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని పాఠ శాలలు కళాశాలలు హాస్టళ్లను సందర్శించి డెంగ్యూ నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఫాగింగ్ కార్య క్రమాలు చేపట్టాలని సూచించారు. స్లమ్ ఏరియాలో పాజిటివ్ కేసులు గల ప్రాంతాల్లో ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని, సీనియర్ ఎంటమాలజిస్టులు, అసిస్టెంట్ ఎంటమాలజిస్టులు ప్రతిరోజు 5 నుండి ఆరు ప్రాంతాలను తప్పకుండా రీ చెక్ చేయాలని సూచించారు.



దానకిషోర్ (ఫైల్)

అక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించాలి

- మీ సేవా డాష్ బోర్డ్‌లో సమస్యలు పెండింగ్ లేకుండా చూడాలి : అదనపు కలెక్టర్ వెంకట చారి

నవతెలంగాణ-సిటీబ్యూరో



రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా హైదరాబాదను తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకట చారి సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, వివిధ సెక్షన్స్ పర్యవేక్షకులతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ల్యాండ్ బ్యాంక్, పీవోబీ, ప్రభుత్వ భూముల కేటాయింపులు, ఆక్రమణలు, మూసీనది ఆక్రమణలు, ఎన్‌వోసి బిల్డింగ్ అనుమతులు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, వాల్టా చట్టం, మీసేవ ధృవపత్రాలు, ఆసరా పెన్షన్లు, సీఎంవో ప్రజావాణి, కలెక్టర్ ప్రజావాణి నివేదికలు తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటిక ప్పుడు పరిష్కారం చేయాలని ఆదేశించారు. సీఎంవో, ప్రజావాణి, మీసేవ దరఖాస్తులన్నీ వెను వెంటనే పరిష్కారం చేయాలని, మీ సేవా డాష్ బోర్డ్‌లో పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భవనాలు, భూములను గుర్తించాలన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు జ్యోతి, దశరథ్ సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసిల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం



నవతెలంగాణ-అంబర్‌పేట

కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రజల మధ్య మత విద్వేశాలు రెచ్చగొడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ పబ్బం గడుపుకుంటుందని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య అన్నారు. గురువారం అంబర్‌పేట జోన్ సీఐటీయు జోన్ కార్యాలయాన్ని నగర కార్యదర్శి శ్రీనివాస్ తో కలిసి వీరయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేందర్ అధ్యక్షతన జరిగిన సభలో ఈ సందర్భంగా ఎస్.వీరయ్య మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలోని సీఐటీయు అనేక కార్మిక పోరాటాలు చేసిందని కార్మికుల పక్షాన నిలబడి అనేక సంక్షేమ పథకాలు కనీస వేతన అమలు కోసం పోరాటం నిర్వహించిందన్నారు. ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేసి వేల మందికి ఇండ్లు ఇప్పించిందని కానీ ఇప్పుడు దేశంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండి కార్మికుల యొక్క హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తుందని 44 కార్మిక చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని యజమానులకు అనుకూలంగా ఉండే లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల జీవితాలు నాశనం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంబర్‌పేట నియోజకవర్గంలో వేల సంఖ్యలో అసంఘటితరంగా కార్మికులు ఉన్నారని వారందరి కోసం సీఐటీయు అహర్నిశ లు కృషి చేస్తూ పనిచేస్తుందని సీఐటీయు ఆఫీసు కార్మికుల అడ్డాగా పనిచేయాలని కార్మికులకు ఏ సమస్య వచ్చినా సీఐ టీయు ఆఫీసుకు వచ్చే విధంగా నాయకత్వం పనిచేయాల ని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నగర కార్యదర్శి ఎం.వెంకటేష్, అంబర్‌పేట జోన్ నాయకులు జి.రాములు, బి.సుబ్బారావు, షబానా, వరలక్ష్మి ,హైదరా బాద్ జిల్లా నాయకులు ఎం. శ్రీనివాస్, నాగలక్ష్మి, ఎం.శ్రీనివాసరావు, కుమార్, కె.అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థలో ఉన్న ఆర్టిజెన్లకు వెంటనే కన్వర్షన్ ఇవ్వాలి



- సీఐటీయు అజామాబాద్ డివిజన్ సర్కిల్ ప్రెసిడెంట్ వెంకన్న

నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యుత్ సంస్థలో ఉన్న ఆర్టిజెన్స్‌కి వెంటనే కన్వర్షన్ ఇవ్వాలని సీఐటీయు అజామాబాద్ డివిజన్ సర్కిల్ ప్రెసిడెంట్ వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం అజామాబాద్ డివిజన్ ఆర్టిజెన్స్ సమావేశం సీఐటీయు సిటీ కార్యాలయంలో నాయకులు కే సత్యం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సర్కిల్ ప్రెసిడెంట్ వెంకన్న, ఎఫ్ఎం రాకేష్, జేఎల్ఎం కిరణ్ కుమార్, రాజేశ్వర్‌లు హాజరై మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థలో ఉన్న ఆర్టిజెన్స్‌కి వెంటనే కన్వర్షన్ ఇవ్వాలని కన్వర్షన్ ఇచ్చే లోపు స్టాండింగ్ ఆర్డర్‌లో ఉన్న ప్రకారంగా ప్రతి ఒక్క కార్మికునికి గ్రేట్ చేంజ్ ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం హెచ్ 82 యూనియన్ నుండి 30 మంది ఆర్టిజన్స్ తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్‌లో చేరారు. కొత్తగా చేరిన వారికి యూనియన్ కండువా కప్పి యూనియన్లకు ఆహ్వానించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని పోరాటాలు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయం చేశారు. చేరిన వారిలో టీ. సైదులు, శ్రీరాములు, సోమయ్య, మధు, యాదగిరి కుటుంబరావు చేరారు.

వచ్చేనెల 1న అఖిలభారత పశుగణన కార్యక్రమం

- గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

వచ్చేనెల 1వ తేదీ నుంచి 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం జరుగుతుందని, ఇంటికి వచ్చే విషయ సేకరణదారులకు పశువుల సమగ్ర సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. వచ్చేనెల ఒకటో తేదీ నుంచి డిసెంబర్ 31 వరకు జరుగు అఖిలభారత పశుగణన గోడ పత్రికను గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశమంతా జరుగు ఈ పశుగణన కార్యక్రమంలో అన్ని పశు జాతులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, పందులు, గుర్రాలు, గాడిదలు, కుక్కలతో పాటు అన్ని రకాల పశు సంపద గణన అని తెలిపారు. పశు గణన కోసం ఇంటికి వచ్చే విషయ సేకరణదారులకు మీ పశువుల సమగ్ర సమాచారం అందించాలనీ, తద్వారా పశుగణ రంగ పథకాల రూపకల్పనకు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పశు గణన కోసం 127 మంది ఎన్యు మారేటర్లు, 30 మంది సూపర్‌వైజర్లు, 92 వార్డులలో ఇంటింటికి సందర్శించి పశుగణన చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక అధికారి డాక్టర్ పి వెంకటేశ్వర్లు, డీఈవో ఆర్. రోహిణి, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఈవో పామీయా నాయక్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

బహదూరపూర మండల విద్యాధికారి(డిప్యూటీ ఈవో)గా పామీయా నాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అందుల పాఠశాల దారుల్ షిఫ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు లు కలిసి అభినం దించారు. అనంతరం శాలువలతో సన్మానించి.. పలు స్థానిక సమస్యలను నూతన డిప్యూటీ ఈవో దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డి, ఖురీష్య, ఉపాధ్యాయులు రామారావు, జావేద్, నాగేశ్వర రావు, సద్గుణ, పార్వతి, యాదమ్మ, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమాదేవి, ఐఈఆర్పీ ప్రవీణ్ పాల్గొన్నారు.

ఎంపీ కంగనా రనౌత్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

- పోలీసుల ఫిర్యాదు చేసిన మాజీ ఎంపీ వీహెచ్.హనుమంతరావు



నవతెలంగాణ-అంబర్‌పేట

బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ పై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీహెచ్.హనుమంతరావు మండి పడ్డారు. సంబంధంలేని అంశాలను ప్రస్తావి స్తూ రాజకీయ గుర్తింపు తెచ్చుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలపైన అనేక ఆరోపణలు చేస్తున్నారని, మహిళ సీఆర్పీఎఫ్ అధికారి చెంప దెబ్బకొట్టినా కూడా తనలో మార్పు రాలేదనీ మాజీ ఎంపీ వీహెచ్. హనుమంతరావు అన్నారు. గురువారం కంగనా రనౌత్‌పై అంబర్‌పేట పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులపై రైతులపై అసభ్యకరంగా మాట్లాడుతున్న కంగనా రనౌత్‌పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వీహెచ్ హనుమంతరావు మాట్లాడుతూ లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి డ్రగ్స్ అలవాటు ఉందనే ఆరోపణలు చేయడం సమంజసం కాదని, ఆయన చెత్త ప్రసంగాలు చేస్తాడని కామెంట్ చేయడం పట్ల తమ మనోభావాలు దెబ్బ తిన్నాయన్నారు వీహెచ్. అన్నారు. కంగనా మీద హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశామని, ఈ లాంటి వాళ్ళను బీజేపీ ప్రోత్సహిస్తే ప్రజలు తిరగబడి తరిమికొడతారన్నారు. కంగనా రనౌత్ ను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా మీద ఉందన్నారు. కంగనా మీద కేసులు నమోదు చేయా లని డీజీపీ, కమిషనర్‌లకు విజ్ఞప్తి చేస్తున్నామ న్నారు. రంగనాథ్ మంచి పనిచేస్తున్నారు కాబట్టి తనను అప్రిషేట్ చేస్తున్నానన్నారు. పేదల ఇండ్లు కూల్చితే.. డబుల్ బెడ్ రూం ఇండ్లు వాళ్లకు ఇవ్వాల ని, అంబర్‌పేటలోని ముస్లిం స్మశాన వాటికలో కూడా ఇండ్ల నిర్మాణం చేస్తున్నారని, దీని మీద కూడా చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజల వైపు నిలబడాలని.. కుటుంబ సభ్యులు అక్రమ నిర్మాణం చేపట్టినా కూల్చే స్తామని సీఎం ప్రకటన చేశారని ఇది స్వాగతించాల్సిన అంశమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ పులి జగన్, ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్య క్షులు పొలినేని రామ్మోహన్‌రావు, గడ్డం శ్రీధర్ గౌడ్, కోటం అనిల్, రావుల సుధాకర్, కిషోర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

లేబర్ డిపార్టుమెంట్ ఎన్నికలు నిర్వహించిన ఐఎన్‌టీయుసీ విజయం ఖాయం

- ఐఎన్‌టీయుసీలో చేరిన 200మంది జీహెచ్ఎంసీ ఉద్యోగులు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

లేబర్ డిపార్టుమెంట్‌లో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఐఎన్‌టీయుసీ విజయం సాధించడం ఖాయమని ఐఎన్‌టీయుసీ అనుబంధ మున్సిపల్ సహకార్ మజూర్ యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఆదిల్ షరీఫ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం లోని యూనియన్ కార్యాలయంలో సుమారు 200 మంది జీహెచ్ఎంసీ ఉద్యోగులు ఆదిల్ షరీఫ్ సమక్షంలో ఐఎన్‌టీయుసీలో చేరారు. ఈ సందర్భంగా ఆదిల్ షరీఫ్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న ఉద్యోగులకు 4వ తరగతి నుండి ఎఎంసీ కేటగిరీలకు పదోన్నతుల కోసం మున్సిపల్ సహకార్ మజూర్ యూనియన్ పోరాడుతుందన్నారు. జీహెచ్ఎంసీ ఉద్యోగుల బదిలీ, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి, 2004 ఏప్రిల్ 1వ తేదీ తర్వాత నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, త్వరలోనే పాత పెన్షన్ విధానం అమలయ్యేలా కృషి చేస్తామన్నారు. ఉద్యోగుల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా రాజీలేని పోరాటం చేస్తున్న ఐఎన్‌టీయుసీ అనేక విజయాలు సాధించిందన్నారు.

శ్రీశైలం సేవలు ఎనలేనివి..



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఆర్యవైశ్య సంఘంగా ప్రజలకు ఆయన చేసిన సేవలు ఎనలేనివని పురానాపూల్ డివిజన్ మజ్లిస్ కార్పొరేటర్ సున్నం రాజ్మొహన్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణరావులు అన్నారు. పాతబస్తీ దూద్‌బౌలి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం ట్రస్ట్ భవన్ ప్రధాన కార్యదర్శి, సేవారత్న స్వర్గీయ కల్బగూరి శ్రీశైలం శ్రద్ధాంజలి కార్యక్రమం భవన్‌లో నిర్వహించారు. పురానాపూల్ డివిజన్ మజ్లిస్ కార్పొరేటర్ సున్నం రాజ్మొహన్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణరావు, దూద్‌బౌలి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోరేటి ఆనంద్ గుప్తా, శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయ ప్రధాన కార్యదర్శి కట్టా నర్సింహారావు ముదిరాజ్, దూద్‌బౌలి ఆర్యవైశ్య మహిళా మండలి ప్రతినిధులు, పాతబస్తీ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు కె.రమేష్, ప్రధాన కార్యదర్శి బి.భరతాచారి, కోశాధికారి కె.శ్రావణ్ కుమార్, ప్రతినిధులు పి. సూర్య నారాయణ, విజయానంద్రరావు, సయ్యద్ నిస్సార్ అహ్మద్ తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సీనియర్ జర్నలిస్టు శ్రవణ్, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం



నవతెలంగాణ-ముషీరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ రూ.4016 నుంచి రూ.6 వేలకు పెంచాలని ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ నేషనల్ ప్రెసిడెంట్ వల్లభనేని ప్రసాద్ డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యల పరిష్కారానికి గురువారం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును తన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ నేషనల్ ప్రెసిడెంట్ వల్లభనేని ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా వికలాంగులు ఉన్నారు. వికలాంగుల పరిరక్షణ చట్టం 2016 ఆర్‌పీడబ్ల్యూడి ప్రకారం వికలాంగులకు సకలాంగుల సమాన స్థాయికి కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వికలాంగులకు అనేక హామీలు ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలుగా అయినా ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేయూత పథకం వికలాంగుల పెన్షన్ రూ. 4016 నుంచి రూ. 6వేల వరకు పెంచి పంపిణీ చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర మంతటా ఆర్‌టిసిలో ఉచిత ప్రయాణ వసతి కల్పించాలన్నారు. వికలాంగులకు కేటాయించిన ఉద్యోగాలు క్యాలెండర్ పద్ధతిలో భర్తీ చేయుటకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలన్నారు. వికలాంగుల హక్కుల చట్టం చట్టం 2016ను అమలు చేసి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 5శాతం కేటాయించాలన్నారు. వెంటనే సమస్యల పై స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి భారతి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్, కిరణ్ కుమార్, ఇమ్రాన్, కిషోర్, వెంకటేష్, దస్తగిరి ,తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ పైపులతో దాడి.. యువకుడు మృతి

నవతెలంగాణ-హైదరాబాద్ డెస్క్

గ్యాస్ పైపులతో యువకుడిని కొట్టడంతో అతను మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్‌లోని వినాయక నగర్ కాలనీలోని విఘ్నేశ్వర వసతి గృహంలో కళ్యాణ్ (30) గత నాలుగు నెలల క్రితం నుంచి ఉంటున్నాడు. హాస్టల్ ఫీజు రూ.27వేలు కట్టలేక సదరు యువకుడు హాస్టల్ వదిలి వెళ్లిపోయాడు.కాగా తిరిగి బుధవారం రాత్రి 8.30గంటల ప్రాంతంలో హాస్టల్ కు వచ్చి రూ.17వేలు చెల్లించడానికి ప్రయత్నించగా హాస్టల్ నిర్వాహకులు తిరస్కరించారు. దాంతో తిరిగి వెళ్తుండగా దారిలో ముగ్గురు యువకులు వచ్చి గ్యాస్ పైపులు,వైర్లతో తీవ్రంగా దాడి చేయడంతో కళ్యాణ్ మృతి చెందాడు.గొడవ గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు 108సిబ్బందిని పిలిపించి ప్రాథమికంగా మృతి చెందినట్టు నిర్ధారించినట్టు తెలిపారు.అనంతరం మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.మేడ్చల్ సీఐ సత్యనారాయణ, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ నరసింహులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తెలుగు భాషా దినోత్సవన్ని పురస్కరించుకొని ఖైరతాబాద్ ఆనంద్ నగర్ సెంట్ కాన్వెంట్ స్కూల్ లో గురువారం తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు మాతృభాషను మరిచిపోవద్దని.. అమ్మకన్న కమ్మనైన మాతృభాషను ఎల్లవేళ గుర్తుంచుకొని తెలియని వారికి తెలియజేయాల్సిన అవశ్యకత విద్యార్థులు ఉపాధ్యాయుల పైనే ఉందని తెలిపారు.
నవతెలంగాణ - బంజారాహిల్స్





'కిమ్స్ సన్ షైన్'ను సందర్శించిన మాల్దీవ్ హెల్త్ కేర్ ప్రతినిధి బృందం

నవతెలంగాణ-బేగంపేట్

ఆధునిక వైద్య సేవలను మరింత విస్తృతం చేయడంతో పాటు వైద్యరంగంలో వస్తున్న టెక్నాలజీని విస్తరించేందుకు కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ ముందుంటుందని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏవి గురవారెడ్డి తెలిపారు. బుధవారం మాల్దీ హెల్త్ కేర్ నుంచి మాలి సిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఈఓ ఇబ్రహీం అబ్దుల్ రజాక్ హలీం నేతృత్వంలో డిప్యూటీ సీఈఓ డాక్టర్ షా అబ్దుల్లా మహిర్, మహమ్మద్ ముబరాక్ తదితరుల బృందం హాస్పిటల్ ను సందర్శించింది. ఈ సందర్భంగా డాక్టర్ ఏవి గురవారెడ్డి తో కలిసి వైద్య ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు తగిన సహాయ సహకారాల విషయంపై చర్చించారు. కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్, మాల్దీవుల ఆరోగ్యం మంత్రిత్వ శాఖల మధ్య భాగస్వామ్యాన్ని నెలకొల్పడం, మాల్దీవుల్లో వైద్య నైపుణ్యం, శిక్షణ కార్యక్రమాలు, వర్క్ షాప్‌ల ద్వారా టెక్నాలజీని విస్తరించే అంశాలపై చర్చించారు. మాల్దీవుల్లో ఆధునిక శిక్షణ ద్వారా అక్కడి వైద్యుల నైపుణ్యాలను పెంపొందించడంతోపాటు ఆరోగ్య సంరక్షణ సేవలను బలోపేతం చేయడంలో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్ ముందుంటుందని డాక్టర్ ఏవి గురవారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సీఓఓ సుధాకర్ జాదవ్, కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్ ఇంటర్నేషనల్ హెడ్ గోకుల్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కాలుష్యాన్ని అరికట్టకపోతే రేపటి రోజు ఉండదు

- ఉజ్వల భవిష్యత్ కోసం పర్యావరణం పరిరక్షించుకోవాలి
- నూతన సదుపాయాల కల్పన వర్క్‌షాప్ లో వక్తలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రపంచ వ్యాప్తంగా గాలి, నీరు, భూమి, కలుషితమవుతున్నందున ఒకవైపు అత్యధిక వేడి గాలులు, మరోకవైపు తుఫానులు, వరదలు, కరవు, కార్చిచ్చులు మరికొన్ని ప్రదేశాల్లో భూకంపాలు సంభవిస్తున్నాయని, అడవుల నరికివేత, గ్రీన్ హౌస్ గ్యాసెస్ పెరిగిపోవడం అన్నీ కూడా గ్లోబల్ వార్మింగ్ సంకేతాలని ప్రఖ్యాత ఇంజనీర్ జీ. కొండల్ రావు అన్నారు. సముద్రాలతో సహా సోలార్ వ్యవస్థ కూడా కాలుష్య ప్రమాదంలో చిక్కిపోయిందన్నారు. ఒక బాధ్యతాయుత పౌరులుగా ఇంజనీర్లతో పాటుగా మేధావి వర్గానికి చెందిన వారంతా ఈ కాలుష్యాన్ని అరికట్టకపోతే రేపటి రోజు ఉండదని ఆయన హెచ్చరించారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియాలో సెంటర్ 'ఫర్ క్లైమేట్ ఛేంజ్' ఏర్పాటు చేసిన కాలుష్య రహిత వాతావరణం కోసం నూతన సదుపాయాల కల్పన పై గురువారం జరిగిన వర్క్ షాప్ లో కొండల్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులు, అధికారులు, ఇంజనీర్ ప్రముఖులు హాజరైన ఈ సమావేశంలో వాతావరణ మార్పుల కోసం వినూత్న సాంకేతిక విధానాలు - కేస్ స్టడీస్ మరియు ఉత్తమ పద్ధతుల మీద వివరించారు. 1757 నుండే వాతావరణ విధ్వంసం మొదలయ్యిందన్నారు. పారిశ్రామీకకరణలో అడవుల నరికివేత, వాహనాల కాలుష్యం, నీటి కాలుష్యం పెరిగిపోయిందని, భవిష్యత్తులో ప్రకతి విపత్తులు మరింత భీకరంగా సంభవించే ముప్పునుండి అరికట్టడానికి వినూత్న సాంకేతిక విధానాలు అవసరమన్నారు. భారత్‌లో 54 శాతం ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, 2050 వరకు నీళ్ల ఇబ్బందులు ఏర్పడ్తాయని ఇన్ స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఐ.ఎస్.ఎన్ రాజు అభిప్రాయపడ్డారు. ప్రస్తుత వాతావరణ మార్పులను సవాలుగా స్వీకరించే విధంగా ఇంజనీర్లు సిద్ధంగా ఉండాలన్నారు. ఇటీవలి వయనాడ్ వరదలు మొదలైయనవి అన్నీ కూడా వాతావరణ మార్పులతో వస్తున్నాయని, ఇంజనీర్లకు పెను సవాలుగా మారుతున్న వీటిపై సమగ్ర అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వాలన్నారు. కాంక్రీటు నిర్మాణాల వలన పెరుగుతున్న వాతావరణం చర్యలు, నివారణలపై ఐఐటి ప్రొఫెసర్ కే.వీ.ఎల్ సుబ్రమణ్యం, సాంకేతిక విధానాల ద్వారా వాతావరణ మార్పులను అధ్యయనం చేయడం పై జె.ఎన్ టి.యు ప్రొఫెసర్ విజయ లక్ష్మి వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జీ. రామేశ్వర్ రావు మాట్లాడుతూ పెరుగుతున్న పట్టణీకరణ వలన ఉత్పన్నమయ్యే అనేక ప్రజా సమస్యలపై తమ కాలేజ్ ద్వారా మేధావి వర్గంతో కూడిన అనేక సమావేశాలు ఏర్పాటుచేశామని, వారి సూచనలను, సలహాలను ఎప్పటికపుడు ప్రభుత్వానికి నివేదికల రూపంలో అందిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి చేయూత ఇచ్చిన టీ.ఎం.టి టెక్నికల్ మార్కెటింగ్ హెడ్ రాజీవ్ బిస్త్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను కుదిపే పర్యావరణ నష్టాలను తగ్గించాలంటే యువతరం తమ ఆలోచన విధానానికి పదును పెట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి సెంటర్ ఫర్ క్లైమేట్ చేంజ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్ డాక్టర్ చంద్రకళ, డాక్టర్ నరేశ్‌లు అంకర్స్‌గా నిర్వహించారు.



యూనివర్సిటీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- టీయూఎన్‌టీఏ నాయకులు

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీయూఎన్‌టీఏ) నాయకులు డిమాండ్ చేశారు. ఓయూ లో గురువారం డిమాండ్ డే ను నిర్వహించారు. ఈ మేరకు ఓయూ పరిపాలనా భవనం వద్ద ఉద్యోగులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలు వురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న పెన్షన్, హెల్త్ కార్డులను తమకు కూడా వర్తింప జేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలను నియమించాలని విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీలో 2001 నుంచి 2004 వరకు నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని 2004 సెప్టెంబర్ తరువాత నియమితులైన ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. వర్సిటీలలో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర ఉద్యోగుల పోస్టులను భర్తీ చేసేందుకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని అన్నారు. వర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, టైంస్కేల్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని, ఔట్సోర్సింగ్ విధానాన్ని ఎత్తివేసి నేరుగా వర్సిటీయే వేతనాలు చెల్లించాలని కోరారు. యూనివర్సిటీల పాలక మండలిలో నాన్ టీచింగ్ ఉద్యోగులకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీ ఉద్యోగులందరికీ కామన్ సర్వీస్ రూల్స్ కు అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతుల వ్యవస్థను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వార్షిక బడ్జెట్లో విద్యారంగానికి ఆరు శాతం నిధులను కేటాయించి,



బలోపేతం చేయాలన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలైన సమాన పనికి సమాన వేతనంను వర్సిటీలలో అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బియ్యాని.జ్ఞానేశ్వర్ ,నేతలు రవి, నాగరాజ రావు ,విజయ్ కుమార్ , శివ కుమార్ , అక్బర్ బేగ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించాలని పేదలను ఒత్తిడి చేయొద్దు

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

బిల్లులు చెల్లించాలని పేదలను ఒత్తిడి చేస్తూ ఇబ్బందులకు గురి చేయవద్దని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన బేగంపేట డివిజన్‌లోని జవహర్ జనతా, బర్తన్ కాంపౌండ్ బస్తీలలో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జీరో విద్యుత్ బిల్లులు వసూలు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించి ఇప్పుడు అమలు చేయడం లేదనిపలువురు స్థానిక మహిళలు ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఉచితంగా నీటి సరఫరా చేయగా, ఇప్పుడు నల్లా బిల్లులు చెల్లించాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, లేకుంటే నీటి సరఫరా నిలిపివేస్తామంటున్నారని పిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరూ బిల్లులు చెల్లించవద్దని చెప్పారు. అర్హులైన వారందరికీ జీరో విద్యుత్ బిల్లులు, ఉచిత నీటి సరఫరాను వర్తింపజేయాలని, ఇందుకోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తమ బస్తీలో డ్రయినేజీ వ్యవస్థ సక్రమంగా లేదని, రోడ్లపైకి మురుగునీరు చేరి ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దష్టికి కొందరు తీసుకురాగా, నూతన డ్రయినేజీ లైన్ ఏర్పాటుకు, రోడ్ల నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలను అందజేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని కోరగా, తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానికంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. బస్తీలోని కొన్ని ప్రాంతాలకు తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని విన్నవించగా, అవసరమైన ప్రాంతాలలో గేట్ వాల్స్‌ను ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని



వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. బస్తీలలోని పలు చోట్ల తాగునీరు కలుషితం అవుతున్నాయని చెప్పగా వెంటనే వాటర్ లైన్ లను పరిశీలించి కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

సీజనల్ వ్యాధులు తీవ్రంగా ప్రభలుతున్న నేపధ్యంలో పారిశుధ్య నిర్వహణను నిత్యం పర్యవేక్షించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. బస్తీలు, కాలనీలే కాకుండా ఇతర ప్రాంతాల లో కూడా ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించాలన్నారు. అదేవిధంగా బస్తీ దవాఖానా వైద్యులతో మాట్లాడి వైద్య సేవలు, మందుల గురించి ఆరా తీశారు. కొన్ని రకాల మందుల కొరత ఉన్నదని దవాఖానా సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో ఫోన్‌లో మాట్లాడి అవసరమైన మందులను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్పొరేటర్ టి.మహేశ్వరి, డీసీ సమ్మయ్య, జీహెచ్ఎంసీ ఈఈ సుదర్శన్, ఎలెక్ట్రికల్ డీఈ శ్రీధర్, ఏడీఈ దుర్గాప్రసాద్, వాటర్ వర్క్స్ జీఎం వినోద్, డీజీఎం ఆశిష్, శానిటేషన్ డీఈ ధర్మారెడ్డి, స్ట్రీట్ లైట్స్ ఏఈ భరత్, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, నాయకులు శ్రీహరి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నరేందర్, కిషోర్, శేఖర్, ఆంజనేయులు, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అందరూ నిబంధనలు పాటించాలి

- బోయిన్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణ రెడ్డి

నవతెలంగాణ-కంటోన్మెంట్

వినాయక మండపాల వద్ద ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలను పాటించాలని బోయిన్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణ రెడ్డి సూచించారు బుధవారం బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయకుడి మండపాల నిర్వహకులతో అశోక గార్డెన్‌లో బుధవారం రాత్రి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గణేష్ మండపాల ఏర్పాటుకు చేసేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని తెలిపారు. మండప అనుమతి కోసం https://policeportal.tspolice.gov.in/index.htm సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. 2 బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు వాటిని వినియోగించ వద్దని తెలిపారు. గణేశ్ మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్



చేయొద్దని,కనీసం టూ వీలర్ వెళ్లేందుకైనా దారి ఇవ్వాలన్నారు. డీజేలకు అనుమతి లేదన్నారు. రాత్రి 10 దాటిన తర్వాత మైక్లు ఆఫ్ చేయాలని, సీసీ కెమెరాలు,ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేసుకుని నియమాలు పాటించి శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని మండపాల నిర్వాహకులకు సీఐ సూచించారు. ఇన్‌స్పెక్టర్ వి. శివ శంకర్, కె హేమ మండప నిర్వాహకులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే సహకారం లేక కుంటుపడుతున్న అభివృద్ధి



- కార్పొరేటర్ వెంకటేష్

నవతెలంగాణ-బంజారాహిల్స్

జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలో ఎన్నో సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్న తనకు స్థానిక ఎమ్మెల్యే సహకారం లేక పోవడంతో అభివద్ధి కుంటుపడుతున్నదని స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ తెలిపారు. గురువారం డివిజన్ పరిధిలోని ఫిల్మ్ నగర్, వినాయక్ నగర్ ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్ గత ప్రభుత్వ హయంలో విడుదలయిన 20 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్డు నిర్మణ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను దష్టిలో ఉంచుకుని ప్రధాన సమస్యలను పరిష్కరించే దిశగా కమిషనర్ మొదలుకొని ఇతర అధికారులందరూ ఈ ప్రాంతాలను పరిశీలించారన్నారు. వర్షం తగ్గుముఖం పట్టడంతో ఈ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన రహదారి సమస్య, మురుగునీరు మంచినీరు ఇతర సమస్యలకు సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. త్వరలో వినాయక చవితి వస్తుండడంతో స్థానికులకు ఇబ్బంది కలగకుండా ఆలోపు పనులను పూర్తిచేయాలని చెప్పినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఏ ఈ వెంకటేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ జయ చంద్ర, బీఆర్ఎస్ నాయకులు రమేష్, దయానంద్, శెట్టి, మనోహర్, సూరి తదితరులు పాల్గొన్నారు.

మా భూములు మాకు ఇప్పించండి



- ప్రభుత్వానికి కొండకల్ తండా వాసుల విజ్ఞప్తి..

నవతెలంగాణ-బంజారాహిల్స్

తాత ముత్తాతల నుంచి నివసిస్తున్న తమ స్థలాలను అక్రమంగా స్వాధీనం చేసుకోవడమే కాక తమను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్న సంస్థపై చర్యలు తీసుకుని తమకు ఇప్పించాలని ప్రభుత్వానికి కొండకల్ తండా వాసులు విజ్ఞప్తి చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తండా వాసులు రవి,లక్ష్మణ్,చందర్లు మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 362 363, 364, 377లలోని తమ భూములను ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ లాక్కోవాలని ప్రయత్నిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలోని మంత్రులను అడ్డుపెట్టుకొని కబ్జాకు ప్రయత్నాలు ప్రారంభించారని చెప్పారు.ప్రభుత్వం మారిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందని భావించినా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు.తమకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నిస్తే తమపైనే అక్రమ కేసులు బనాయిస్తూ చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని కన్నీరు పెట్టుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఓ కీలక మంత్రి తమకు అండగా ఉన్నారని.. మీరు ఏం చేయలేరని సదరు సంస్థ ప్రతినిధులు భయపెడుతున్నారని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పేదలను వేధిస్తున్న బడా బాబులకు బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. 1997లో రెవెన్యూ (పీటీ), పట్టాలు ఇచ్చారని.. సుమారు ఈ మూడు తండలకు 800 ఎకరాలు ఉంటే అందులో ఒక్కొక్క తండా 200 నుంచి 150 ఎకరాలు సాగు చేస్తుందన్నారు. తాము సాగు చేసే భూమిని కబ్జా చేసి తమ పట్టా పాస్ బుక్ లో ధరణి ద్వారా వచ్చిన నూతన పాస్ బుక్ లో ఉన్న రికార్డ్‌లను రెవెన్యూ తో పాటు కలెక్టర్ దగ్గరకు వెళ్లినా ఓ పక్క పోలీసులతో అనుభవిస్తున్న మానసిక శోభ అంతా ఇంతా కాదని ఆరోపించారు. మూడు తండాలను ఒక్క దగ్గర కలిపి తండాకు 40,50 ఎకరాల కంటే ఎక్కువ సాగు భూమి లేకుండా పూర్తిగా కబ్జా చేశారని తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూడు తండాలకు చెందిన మహిళలు,యువకులు,వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

పార్ట్ టైమ్ లెక్చరర్లకు 50 వేల వేతనమివ్వాలి



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణలోని అన్ని యూనివర్సిటీల్లో, యూనివర్సిటీ అనుబంధ కళాశాలల్లో పని చేస్తున్న పార్ట్ టైం లెక్చరర్లకు నెలకు రూ. 50 వేల వేతనం 12 నెలల పాటు ఇస్తామని ఎన్నికల ముందు తమ మ్యానిఫెస్టోలో చేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండు చేస్తూ గురువారం ఓయూలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ (టీజీఏయూపీటీఏ) ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని వివిధ యూనివర్సిటీల్లో పని చేస్తున్న పార్ట్ టైం టీచర్లు పాల్గొన్నారు.

అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ. జాతీయ స్థాయిలో జరిగే ప్రవేశ పరీక్షల్లో పాసై, పీహెచ్డీలు చేసి యూనివర్సిటీలు, అనుబంధ కళాశాలల్లో చాలి చాలని వేతనంతో, ఆరు నెలల వేతనంతో అరకొర జీవితాలు వెళ్లదీస్తున్న పార్ట్ టైం లెక్చరర్ల ఇబ్బందులను అర్థం చేసుకున్న కాంగ్రెస్ ఎన్నికల ముందు రూ.50 వేల వేతనం, 12 నెలల పాటు ఇస్తామని మ్యానిఫెస్టోలో చేర్చిందన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన చేస్తూ ఎన్నికల ముందు చెప్పిన 6 గ్యారెంటీల్లో అనేక హామీలను నెరవేర్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పార్ట్ టైం టీచర్లకు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేసి నెలకు రూ. 50 వేల వేతనం 12 నెలల పాటు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు డా.రవీందర్ గౌడ్, డా. నాగేంద్రం, డా.మంచాల లింగస్వామి, డా. ఏ.కొండల్, డా.బిక్షపతి, డా.కుమార్, డా. శ్రీలక్ష్మీ రెడ్డి, డా. రాజేష్, డా.ఎస్.శంకర్, డా. మహేష్, డా. గంగాధర్, డా.మినిగిరి రాము, డా. భీమ్ రావు, ముజాయిద్ ఖాన్ , పాల్గొన్నారు.

ప్రతి పౌరుడూ యూనిఫామ్ లేని పోలీస్ : మేడ్చల్ జోన్ డీసీపీ

నవతెలంగాణ-హైదరాబాద్ డెస్క్

ప్రతి పౌరుడు యూనిఫాం లేని పోలీసుని మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి అన్నారు.గురువారం మేడ్చల్ పట్టణంలోని జెడ్పీ బాలుర స్కూల్ లో ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా మేడ్చల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌ను డీసీపీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడూ సమాజంలో జరిగే అసాంఘిక కార్యకలాపాల సమా చారం సేకరించడంతో పాటు పోలీసులకు ఆ సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత ఉందన్నారు.ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. గంజాయి,మత్తు పదార్థాలు ఇంతకుముందు పట్టణాలలో మాత్రమే ఉండేదని ఇప్పుడు గ్రామాలకు కూడా పాకిందని,వాటన్నిటికీ యువత దూరంగా ఉండాలని సూచించారు. మానవ తప్పిదాల వల్ల రోడ్డు ప్రమాదం జరుగుతున్నాయని, ట్రాఫిక్



నిబంధనలు పాటించాలని తెలిపారు. మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి,సీఐ సత్యనారాయణ,డీఐ వెంకట్ రెడ్డి,ఏఎస్ఐ ఆనంద్ కుమార్,హెచ్ఎం పద్మనాభం, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి



- డాక్టర్ పరుశురాం.

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలోని యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ కాంట్రాక్ట్ తెలంగాణ స్టేట్ (యూటీఏసీటీఎస్) అధ్యక్షుడు డాక్టర్ ఎ. పరుశురాం డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు యూటీఏసీటీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని గురువారం ఓయూ టెక్నాలజీ కళాశాలలో నిర్వహిం చారు. పలు తీర్మానాలను ఆమోదించారు. అనంతరం నిర్వహించిన విలేక రుల సమావేశంలో తీర్మానాల వివరాలను పరుశురాం వెల్లడించారు. వర్సిటీల కు వీసీలను త్వరలోనే నియమి స్తామని ముఖ్యమంత్రి ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. అరవై ఏండ్లు దాటిన తరువాత కూడా కాంట్రాక్ట్ అధ్యాపకులు కొనసాగవచ్చని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను స్వాగతించారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఆ తరువాతే వర్సిటీలలో అధ్యాపక భర్తీ చేయాలని సూచించారు. కాంట్రాక్ట్ అధ్యాపకులకు ఏడో పీఆర్సీని అమలు చేయాలని అన్నారు. తమకు బేసిక్ పే, డీఏ, హెచ్ఎస్ఏతో కూడిన పే స్కేళ్లను వెంటనే అమలు పరచాలని కోరారు. యూజీసీ నిబంధనల ప్రకారం వరుసగా ఐదేండ్లు పూర్తైన సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో యూటీఏసీటీఎస్ నాయకులు డాక్టర్ జితేందర్‌రెడ్డి, డాక్టర్ భీమయ్య, డాక్టర్ తిరుపతయ్య, డాక్టర్ విజయకాంత్, డాక్టర్ అర్జున్, డాక్టర్ యశ్వంత్‌రావు, డాక్టర్ రమేశ్, శ్రీశైలం పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శుక్రవారం | ఆగస్టు 30, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యేను కలిసిన ధోబి ఘాట్ రజక సంఘం సభ్యులు



నవతెలంగాణ-నేరేడ్ మెట్

జ్యోతి నగర్ దోబిఘాట్ రజక సంఘం సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రంను అందజేశారు. దోబిఘాట్‌లో రజకులకు మెరుగైన సౌకర్యాలు, చుట్టూ ప్రహరీ గోడ, రజక కులవత్తి చేసుకునే వారికి దోబిఘాట్‌లో వసతులను కలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాండు, యాదయ్య, లక్ష్మయ్య తదితరులున్నారు.



మాజీ మంత్రి నందమూరి హరిక్రిష్ణ 6వ వర్ధంతి సందర్భంగా దా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ జమ్మి గడ్డ ఎన్‌టీఆర్ కూడలి వద్ద ఆయన చిత్ర పటానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ముఖ్య అతిథి గా తెలుగు దేశం ఉప్పల్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కంది కంటి అశోక్ కుమార్ గౌడ్ విచ్చేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డ మీద రాములు యాదవ్, దూదల సాంబమూర్తి గౌడ్, దూదల నిర్మల సాంబమూర్తిగౌడ్, నీరు కొండ సతీష్ బాబు, శ్రీరాములు, సాంభశివ రావు, బింగి భిక్షపతి గౌడ్, తిక్కప్రకాష్, శివనంద్,పరంధామయ్య,రవి, గోబెరు రమేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

బషీర్ బాగ్ విద్యుత్
అమరవీరుల పోరాట స్ఫూర్తి ని కొనసాగిద్దాం



నవతెలంగాణ-కాప్రా

బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తి ని కొనసాగిద్దామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నరసింహారావు అన్నారు. పార్టీ కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ విద్యుత్ అమర వీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు ఆయన హాజరై మాట్లాడుతూ 2000 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు విధానాల అమలు ప్రయోగశాలగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను మార్చే దానికి ప్రయత్నం చేశారని తెలిపారు. ఇందులో భాగంగా విద్యుత్తును సంస్థను ప్రయివేటు పరం చేసి ప్రజలపై విద్యుత్ భారాలు మోపేందుకు యత్నించినట్టు చెప్పారు. దీనిని నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇతర వామపక్ష పార్టీలను, ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున 2000 సంవత్సరం ఆగస్టు 28న బషీర్‌బాగ్‌లో తమ నిరసనను తెలియజేయడానికి వెళుతున్న సందర్భంలో పోలీసులతో లాఠీచార్జి చేయించి బాష్పవాయువులను ప్రయోగించి, గుర్రాలతో తొక్కించి, బుల్లెట్ల వర్షం కురిపించారన్నారు. దాంతో 245 మంది వరకు గాయపడ్డారని, ముగ్గురు రామకష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి బుల్లెట్ తూటాలకు బలై వీరమరణం పొందారని తెలిపారు. ఈ విద్యుత్ పోరాటం భారతదేశం లోనే కాక ప్రపంచవ్యాప్తం గా ప్రపంచ బ్యాంకు వినాశకర విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసే వారికి స్ఫూర్తి నిచ్చిందని తెలిపారు. దాదాపు 12 సంవత్సరాల పాటు ఎలాంటి కరెంటు చార్జీలు పెంచకుండా ప్రజలపై భారాలు వేసే సాహసం చేయలేకపోయారన్నారు. ఈ పోరాట స్ఫూర్తితోనే ప్రస్తుతం అనేక పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జై.చంద్రశేఖర్ సీనియర్ నాయకులు జి.యాదగిరి రావు, కాప్రా సర్కిల్ కమిటీ కార్యదర్శి జి.శ్రీనివాసులు, కమిటీ సభ్యులు బివి సత్యనారాయణ, పి గణేష్, నాయకులు ఎం.శ్రీనివాస్, పి శ్రీనివాస్, దేవి రెడ్డి, శ్రీమన్నారాయణ, శరత్ బాబు, సోమయ్య చారి, నూర్జహాన్, సరోజ, బాలరాజు, వెంకటేష్, ఆర్.శ్రీనివాసు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ మేయర్ గా "ఆమర్ సింగ్"
నేడే ప్రమాణ స్వీకారం

- అభివృద్ధి సంక్షేమ పాలనకై కృషి చేస్తా
- పభుత్వ స్థలాలు, పార్కుల పరిరక్షణకు కృషి ఆమర్ సింగ్





నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ జిల్లాలో మరో కార్పొరేషన్ హస్తగతమైంది. ఈ నెల 9 న పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో ఖాళీ అయిన మేయర్ స్థానానికి శుక్రవారం ఎన్నిక జరగనుంది. ఇప్పటికే కాంగ్రెస్ మేయర్ అభ్యర్థిగా పీర్జాదిగూడ కార్పొరేషన్ 12వ డివిజన్ కార్పొరేటర్ ఆమర్ సింగ్‌ను ప్రకటించడంతో శుక్రవారం జరిగే కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో మేయర్‌గా ఆమర్ సింగ్ ఎన్నిక లాంఛనం కానుంది.

కార్పొరేటర్‌గా..

2020 జనవరిలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికలలో పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని 12 వ డివిజన్ కార్పొరేటర్‌గా బరిలోకి దిగిన ఆమర్ సింగ్ రాజకీయాలలో సీనియర్లుగా ముద్ర పడిన వారిని ఎదుర్కొని భారీ మెజార్టీతో విజయం సాధించారు.

అవినీతి రహిత పాలనే మా ధ్యేయం...

రాజకీయాల్లోకి వచ్చిందే ప్రజలకు సేవ చేయాలని.. కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో డివిజన్ ప్రజలకు అనేక రకాల సేవా కార్యక్రమాలు చేశాను. నేడు మేయర్‌గా సేవ చేసే అవకాశం వచ్చింది. ఇలా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా. ముఖ్యం గా గత పాలకవర్గంలో జరిగిన అవకతవకలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపేందుకు ఉన్నతాధికారులకు విన్నవిస్తాం. అదే విధంగా నగరంలోని ప్రభుత్వ స్థలాలు, పార్కుల కబ్జాలపై చర్యలకు ఆదేశిస్తాం' అని ఆమర్ సింగ్ అన్నారు.

నగరంలోని వీధులను గుర్తించేలా...

పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల్లో ఉన్న వీధులకు గుర్తింపు వచ్చేలా ప్రజలందరూ సులభంగా కాలనీలను గుర్తించేలా కాలనీలను అదునికరిస్తాము. ఏ ఇంటి నెంబర్ ఏ కాలనీలో వస్తుంది. ఎక్కడి నుండి ఎక్కడి వరకు కాలనీల విస్తీర్ణం ఉంది అనే సూచిక బోర్డులు ఏర్పాటు చేసి కాలనీలను, ఇండ్లను సులభంగా గుర్తించేలా సత్వర చర్యలు తీసుకుంటాం.

పైలట్ ప్రాజెక్టు కింద ఎస్ఎన్డీపీ....

నగరంలోని లోతట్టు ప్రాంతాలలో ఉన్న ముంపు సమస్యకు పరిష్కారం చూపేందుకు గత ప్రభుత్వం అసంపూర్తిగా చేపట్టిన ఎస్ఎన్డీపీ ప్రాజెక్టు పూర్తయ్యేలా మా ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్ళి అవసరమైన నిధులు తీసుకువచ్చి పైలట్ ప్రాజెక్టు కింద వరద నీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తాను.

ప్రజల ఆకాంక్షల మేరకు పని చేస్తా : అమర్ సింగ్

పీర్జాదిగూడ నగరంతో మా కుటుంబానికి విడదీయరాని అనుబంధం ఉంది. కార్పోరేటర్‌గా నాకు ప్రజలిచ్చిన అవకాశాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుని ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందకు కృషి చేశాను. ఇప్పుడు నగర మేయర్‌గా అవకాశం వచ్చింది ఇప్పుడు ఇంకా బాధ్యత పెరిగింది. ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నగరాభివద్ధి కోసం కృషి చేస్తాను...

పీర్జాదిగూడ మేయర్ పూర్తి వివరాలు



పేరు: ఆమర్ సింగ్
భార్య : అలేఖ్య మలిపెద్ది
తల్లిదండ్రులు: అనిల్ సింగ్,కుసుమ సింగ్
పుట్టిన తేదీ: 26/02/1985
విద్యార్హత: ఎంబీఏ
సంతానం: కూతురు,కుమారుడు.
నివాసం: పీర్జాదిగూడ కార్పొరేషన్, రాంచందర్ సింగ్ కాలనీ.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో.. ఆధునిక తెలుగు వ్యవహారిక భాష వైతాళికుడు గిడుగు రామ్మూర్తి 141 వ జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం కమలానగర్ ఆఫీసులో నిర్వహించారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి రావు అధ్యకత్వ వహించారు. ముందుగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి స్ఫూర్తి గ్రూపు సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ, బొమ్మగాని రుక్కయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ తెలుగు భాషను వ్యవహారిక భాషలో తీర్చిదిద్దడంలో గిడుగు రామ్మూర్తి పాత్ర అమోఘమని అన్నారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ తెలుగు భాష ఎంతో పురాతరణమైనదని.. దాన్ని ప్రజలు తమ జీవన నేపథ్యంలో సంస్కృతి పరంగాను అభివృద్ధి పరిచారని చెప్పారు. అటువంటి భాష అక్షర రూపంలో రావడానికి శాస్త్రీయ పద్ధతుల్లో తీసుకువచ్చారన్నారు. తెలుగు భాషను గ్రాంథిక భాషగా సంస్కృతాన్ని కుప్పించి తెలుగని చెప్పడం జరిగిందన్నారు. కానీ బాగా పండితులైన వారికి ఆ భాష అర్థమయ్యేదని ప్రజలకు అర్థం కాకుండా చేశారని అన్నారు. అయినా ప్రజలు తమ వరవడిలో తెలుగు భాషను అభివృద్ధి పరిచారని చెప్పారు. మొట్టమొదటగా వేమన సుమతి లాంటి కవులు వాడుక భాషలో తీసుకురావడం అది ప్రజలను నోట్లో సుదీర్ఘ కాలం కొనసాగిందని తెలిపారు. కానీ సాంప్రదాయ వాదులు దాన్ని తొక్కి పెట్టారని.. అయినా దాన్ని ముందుకు తీసుకురావడానికి ఆధునిక సాహిత్య ప్రక్రియలో గిడుగు రామ్మూర్తి పంతులు వ్యవహారిక శైలిలో తీసుకురావడానికి ఎంతో కృషి చేశారని చెప్పారు. తర్వాత కాలంలో తాపీ ధర్మారావు దాన్ని ముందుకు తీసుకువచ్చారన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు గురజాడ అనేక ప్రక్రియలో ముందుకు వచ్చారని చెప్పారు. రుక్కయ్య, శివరామకష్ణ, జయరాజ్, కోమటిరబీలు ప్రసంగించారు. అనంతరం సభికులందరూ చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శివరామకష్ణ, జయరాజ్, కోమటి రవి, చంద్రశేఖర్, శ్రీమన్నారాయణ, గౌస్య, బంగారు నర్సింగ్ రావు, ఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో అక్రమ నిర్మాణాలపై కొరడా..



నవతెలంగాణ-ఉప్పల్

నగరంలో ఒకవైపు హైడ్రా అక్రమ నిర్మాణాలపై హడలెత్తిస్తుంటే, ఉప్పల్ సర్కిల్లో ఉప కమిషనర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో సర్కిల్‌లోనీ అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపిస్తున్నారు. గురువారం ఉప్పల్ భగాయత్‌లో కమర్షియల్ అక్రమ షెడ్‌ను కూల్చివేశారు. దాంతోపాటు హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 8 లో అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి కూల్చి వేసినట్టు ఉప కమిషనర్ ఆంజనేయులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. అక్రమ నిర్మాణాలను తమ దష్టికి వస్తే కూల్చివేతలు తప్పవని హెచ్చరించారు. టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖాన ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-కాప్రా

బస్తీ దవాఖానను నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మూడు గదులున్న బస్తీ దవఖానాను కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ ప్రత్యేక చొరవ తీసుకొని మరొక మూడు గదులు కూడా కలిపారు. అలాగే బాత్రూంలు కూడా ఏర్పాటు చేయించారు. అయితే దాదాపు ఆరు నెలల నుంచి ఈ బస్తీ దవఖానాలో డాక్టర్ లేకపోవడం, కేవలం స్టాఫ్ నర్సు నవనీత ఒక్కరే వస్తున్నారు. ఇదే విషయాన్ని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా ఇప్పటివరకు డాక్టర్‌ను ఏర్పాటు చేయలేకపోవడంపై కార్పోరేటర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తోడు బస్తీ దవఖానాలో బీపీ మిషన్ పనిచేయకపోవడం, అలాగే అనేక సమస్యలు ఉన్నాయని స్థానికులు తెలియజేశారు. ఇప్పటికైనా డీఎంహెచ్ఓ తక్షణమే ఈ బస్తీ దవఖానకు డాక్టర్‌ను ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయి జన శేఖర్, మేకల ముత్యంరెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కవితకు బెయిల్ రావడంతో సంబరాలు



నవతెలంగాణ-నేరేడ్ మెట్

ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు కావడం పై హర్షం వ్యక్తం చేస్తూ మౌలాలి డివిజన్ పరిధిలోని శక్తి మహిళా మండలి సభ్యులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యురాలు, శక్తి మహిళా మండలి అధ్యక్షురాలు కే అనురాధ రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ చెప్పినట్టే కడిగిన ముత్యంలా ఎమ్మెల్సీ కవిత బయటకు వచ్చిందని, కేసీఆర్ పై కక్ష సాధింపులో భాగంగానే ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని, చివరకు అధర్మం ఓడి న్యాయం గెలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి మహిళా మండలి సభ్యులు, పార్టీ సభ్యులు టి.కవిత, వి.కవిత, వై.కవిత, పి.శిరీష, బుచ్చమ్మ, రేణుక, అంజమ్మ, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం





ప్రత్యేక పూజలు చేసిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేయర్ శాంతి కోటేశ గౌడ్, కార్పొరేటర్ సతీష్ కుమార్, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి జంగయ్య యాదవ్, మేయర్ శాంతి కోటేశ గౌడ్.

నవతెలంగాణ-జవహర్ నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12 డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం గత మూడు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. మేయర్ శాంతి కోటేష్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం బుధవారం శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రష్ యాదవ్, స్థానిక కార్పోరేటర్ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మునగాల సతీష్ కుమార్, కార్పొరేటర్లు కాప్రా ఎమ్మార్వో సుచరిత, సిఐ నాగరాజు, మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, జవహర్ నగర్ కాలనీ అధ్యక్షులు అధ్యక్షులు స్థానిక నాయకులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ డే



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ కండ్ల కోయలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆడిటోరియంలో గురువారం ఓరియంటేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై విద్యార్థులకు ఇంజనీరింగ్ ప్రాముఖ్యత గురించి వివరించారు, ఇంజినీరింగ్ నూతన విద్య సంవత్సరంలో అడుగు పెట్టిన విద్యార్థులకు వారిలోని భయాన్ని పోగొట్టేందుకు ఓరియంటేషన్ డే కార్యక్రమం నిర్వహిస్తమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి చామకూర గోపాల్ రెడ్డి, డైరెక్టర్ జంగారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ , కళాశాల ఫ్యాకల్టీ బృందం, ఇంజినీరింగ్ నూతన సంవత్సర విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజల కనీస మౌలిక వసతులకు ప్రాధాన్యత




- మేయర్ శాంతి కోటేష్ గౌడ్, కార్పొరేటర్ శారద మనోదర్ రెడ్డి

నవతెలంగాణ - జవహర్ నగర్

ప్రజల కనీస అవసరాలైన మౌలిక వసతులకు ప్రాధాన్యతనిస్తామని, డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేశ్ గౌడ్, కార్పొరేటర్ శారద మనోదర్ రెడ్డి అన్నారు. గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 25 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ స్థానిక అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కార్పొరేటర్ నవీన్ కుమార్, బాచుపల్లి దయాకర్ చారి, బుజ్జి, బాబు, శీను, డివిజన్ నాయకులు బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం



నవతెలంగాణ-కీసర

బీజేపీ దేశవ్యాప్తంగా చేపట్టబోయే సభ్యత నమోదు కార్యక్రమ సన్నాహక సమావేశం పార్టీ నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు బుద్దవరం వేణుగోపాల్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధి శ్రీనివాస్ పాల్గొన్ని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల్ రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మెన్ కాకుంట్ల చంద్ర రెడ్డి , కౌన్సిలర్ లక్ష్మీ వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ ,మాజీ జెడ్పీటీసీ సురేష్ , మాజీ ఎంపీటీసీ బలరాం, జిల్లా కార్యవర్గ సభ్యులు కిషోర్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జంగారెడ్డి, రవీందర్ రెడ్డి, నాగరాజు , జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిరామారావు , బాలాజీ , తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మొక్కలను పెంచుదాం..కాలుష్యాన్ని తగ్గిద్దాం..




- బాలవికాస సంస్థ సిటీ డైరెక్టర్ బూడిద వెంకటేష్
- బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో.. 150 పండ్ల మొక్కల పంపిణీ

నవతెలంగాణ-జవహర్ నగర్

మొక్కలను పెంచుదాం పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిద్దామని బాలవికాస స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ సిటీ డైరెక్టర్ బూడిద వెంకటేష్ అన్నారు. గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ మదర్ థెరిసా కాలనీలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా కొబ్బరి, సపోటా, జామ, మామిడి, మొదలగు 150 పండ్ల మొక్కలను బాలవికాస సంస్థ ప్రతినిధులు కో ఆర్డినేటర్ సెల్వీ, లూర్దు, మేరీ, విక్టోరియా రాణి, మంజులతో కలిసి మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచి వాటిని పరిరక్షించుకోవాలని, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో శారద, భాగ్యలక్ష్మి, కళ, సరస్వతి, యశోదమ్మ, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-నేరేడ్ మెట్

ఇంటి నుంచి దుకాణానికి వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లి వ్యక్తి అదృశ్యమైన ఘటన నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక నగర్ సమీపంలో నివసించే అభిరామ్ దాస్ అనే వ్యక్తి 4 ఏండ్ల నుంచి ప్లంబర్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 28వ తేదీ నాడు 9:30 గంటలకు బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో గురువారం తన సోదరుడు మధుసూదన్ దాస్ నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
శుక్రవారం | ఆగస్టు 30, 2024 | www.navatelangana.com

ఓటింగ్ సరళిపై దిశా నిర్దేశం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా.. గురువారం కూకట్‌పల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివ చౌదరి, బచ్చుమల్లి, సీనియర్ నాయకుడు బాబ్జి కుమార్‌లు పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ ఓటింగ్ అప్డేట్, ఓటింగ్ సరళి, ఓటింగ్ వేసే విధానాన్ని గురించి యూత్ కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అన్నారు. బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ వసుంధర హాస్పిటల్ దగ్గర నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టార్మ్ వాటర్ డ్రయినేజీ మెయిన్ హెూల్ డ్యామేజ్ కవర్స్ మార్చాలని అధికారులకు సూచించారు. వర్షకాల దృష్ట్యా నాణ్యతతో కూడిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయుడు, జిల్లా గోపాల్, భాస్కర్ రావు, శారద తదితరులు పాల్గొన్నారు.

రంగధాముని చెరువు వద్ద 7 క్రేనుల ఏర్పాటు



● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

వినాయక చవితి ఉత్సవాలలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూడాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు సూచించారు. సెప్టెంబర్ 7వ తేదిన జరగనున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ ఎమ్మెల్యేతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ మాట్లాడుతూ రానున్న వినాయక చవితి ఉత్సవాలలో ప్రజలకు భక్తులకు కావాల్సిన మౌలిక వసతుల గురించి జీహెచ్ఎంసీ, ఎలక్ట్రిసిటీ అధికారులతో, పోలీస్ అధికారులు, ట్రాఫిక్ అధికారులతో, ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలలో రంగధాముని చెరువు వద్ద 7 క్రేనులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా భక్తులకు ప్రజలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా జీహెచ్ఎంసీ అధికారులు శానిటేషన్, ఎలక్ట్రిసిటీ, వాటర్ వర్క్స్ అధికారులు, పోలీసు అధికారులతో మాట్లాడుతూ గత సంవత్సరం ఉత్సవాలలో అన్ని విభాగాల వారు పని చేయడం వల్ల ఎలాంటి ఆటంకాలు జరగలేదని పేర్కొన్నారు. ఈ యేడు కూడా ఎలక్ట్రిసిటీ అధికారులు రంగదాముని చెరువు వద్ద ఎలాంటి ఆటంకాలు కలగకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ట్రాఫిక్ పోలీసులకు భక్తులు విగ్రహాలు నిమర్జనానికి వచ్చే సమయంలో భక్తులకు వాహనాలను పార్కింగ్ చేయడం కొరకు ప్రయివేటు స్థల యజమానులతో మాట్లాడి పార్కింగ్ కావాల్సిన స్థలాన్ని ఇప్పించే ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. శానిటేషన్ అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి రోజు శానిటేషన్ పర్యవేక్షణ చేయాలన్నారు. మొదటి రోజు నుండే ఆరోగ్య శాఖ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. కార్పొరేటర్లు సబిహా గౌసుద్దీన్, మహేందర్, జీహెచ్ఎంసీ అధికారులు, పోలీస్ అధికా రులు ఎలక్ట్రిసిటీ అధికారులు, ఆర్టీసీ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భారీ బందోబస్తు

● రాచకొండ సీపీ సుధీర్ బాబు
● వివిధ విభాగాల అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం



నవతెలంగాణ-నేరేడ్ మెట్

గణేశ్ నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్టు రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో గురువారం నేరేడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో సీపీ సమన్వయ సమావేశంను నిర్వహించారు. హాజరైన వారితో చర్చించి క్షేత్ర స్థాయిలో గణేశ్ ఉత్సవ నిర్వాహకులు ఎదుర్కొనే సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గణేష్ విగ్రహాల ఏర్పాటు, నిమజ్జనం ప్రణాళిక ప్రకారం జరిగేలా, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని పోలీసు శాఖ కృషి చేస్తోందని, కమిటీల నిర్వాహకులు కూడా సహకరించాలన్నారు. వేడుకలను భక్తులు శాంతియుతంగా, ఘనంగా జరుపుకోవాలన్నారు. మండపాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతి భద్రతల సమస్య రానివ్వవద్దని సూచించారు. ఉద్రిక్త పరిస్థితుల్లో కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదన్నారు. మండపాల్లో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని, గణేష్ మండపంలో రోజంతా వాలంటీర్లు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని, రాత్రి సమయంలో కనీసం ముగ్గురు ఉండేలా చూసుకోవాలని, భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేసేలా నిర్వహకులు చర్యలు తీసుకోవాలని, తాత్కాలిక ప్రాతిపదికన అయినా ఉత్సవాలు ముగిసే వరకు సీసీ టీవీలు ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ మండపాల నిర్వాహకులు, కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. సమీపంలో ఉన్న చెరువు లేదా కుంటల లోతును బట్టి విగ్రహాల ఎత్తును నిర్ణయించి ఏర్పాటు చేయాలని సూచించారు. గణేశ్ ఉత్సవ నిర్వాహకుల సౌలభ్యం కోసం ఇక నుండి రాచకొండ పోలీసు వెబ్‌సైట్ ఆన్లైన్ లింక్ ద్వారా స్థానిక పోలీసు వారికి నిర్దిష్ట వివరాలతో సమాచారం ఇవ్వాలన్నారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన లింక్ https://policeportal.tspolice.gov.in/index.htmను రాచకొండ పోలీస్ సామాజిక మాధ్యమాల అకౌంట్లలో ఇప్పటికే పోస్టు చేసినట్టు పేర్కొన్నారు.

గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్ల నిర్వహణ, భద్రతకు సంబంధించిన ఆయా శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవసరమైన మేరకు అన్ని శాఖల అధికారుల ఫోన్ నంబర్లతో కూడిన బుక్ లెట్లను త్వరలోనే గణేశ్ ఉత్సవ నిర్వాహకులకు అందిస్తామన్నారు. నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా చెరువులు, ఇతర నిమజ్జన నీటికుంటల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, అవసరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు కట్టల వద్ద టెంట్లు, విద్యుత్ లైట్లు, బారికేడ్లను, మంచినీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్, ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, డీసీపీ ఎస్‌బీ కరుణాకర్, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ మురళీధర్, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, ఎల్‌బీ నగర్ మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, పలువురు ఏసీపీలు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, అధికారులు, తదితరులు ముఖ్య అతిథులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు..



● కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

గణేష్ నిమజ్జన ఏర్పాట్లను అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ అధికారులకు ఆదేశించారు. గురువారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ అధ్యక్షతన కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిల్ పరిధిలో చెరువుల దగ్గర గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జంట సర్కిల్ పరిధిలో గణేష్ నిమజ్జనం కోసం ప్రత్యేకంగా నిర్మిస్తున్న కొలనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జనం నిర్వహించే చెరువుల వద్ద సకల సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద రక్షణ కంచలు, పెద్ద క్రేన్లు, చిన్న క్రేన్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానంగా లైటింగ్ వ్యవస్థ, పారిశుద్ధ్యం, తాగునీటి వసతి, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ అంతరాయం కలిగినట్లయితే ఇబ్బందులు తల్తితకుండా జనరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఘాట్ వద్ద పోలీస్, మున్సిపల్ సిబ్బంది, గజ ఈతగాళ్లతో పాటు వాలంటీర్లను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం సజావుగా జరగడంతో పాటు నిమజ్జనం తర్వాత విగ్రహాలతో సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ నరసింహ, కుత్బుల్లాపూర్ తహశీల్దార్ అబ్దుల్ రెహమాన్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు, చిన్నారెడ్డి, పోలీసులు, రెవెన్యూ, అగ్నిమాపక, విద్యుత్, ట్రాఫిక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవలోనే సంతృప్తి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నానని కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సామాన్య ప్రజలు, పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్థానికంగా నెలకొన్న సమస్యలను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

అభివృద్ధి పనులకు పెద్ద పీట వేస్తాం

● నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

అభివృద్ధి పనులకు పెద్ద పీట వేస్తామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెం 4 లోని ఆర్ఎల్ నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.5 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణానికి చైర్మెన్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీలో దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్ బుదవారం లక్ష్మి వేణుగోపాల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా కమిషనర్‌ను కలిసిన సత్యం శ్రీరంగం

● కూకట్‌పల్లిలో కబ్జాల వివరాలు అందజేత



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో కనుమరుగు అవుతున్న చెరువులు, నాళాలను పరిరక్షించేందుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం కలిశాడు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఉన్న చెరువుల, నాళాల పూర్తి వివరాలను అందించి వాటి కబ్జాల వివరాలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ... గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు స్థానిక ప్రజా ప్రతినిధి ప్రోద్బలంతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో అక్రమ కట్టడాలకు హద్దు అదుపు లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఆక్రమణల్లో భీముని కుంట, కాముని చెరువు, రంగధాముని కుంట, సున్నం చెరువు, పరికి చెరువు, నల్ల చెరువు, మైసమ్మ చెరువు, ముండ్ల కత్వ తదితర చెరువులు కూడా ఉన్నాయని తెలిపారు. కైతాలాపూర్ కుంట, ఖాజా కుంట, కూకట్‌పల్లిలో నాళాల సంఖ్య, బాలానగర్‌లో 150 ఫీట్లు ఉన్న నాళాని పూడ్చి 40 ఫీట్లు చేశారని, బోయిన్‌పల్లి వద్ద బోయిన్ చెరువులు, నాలాలన్నీ ఆక్రమణలకు గురయ్యాయని తెలిపారు. మైసమ్మ చెరువు, రంగనాయకి చెరువు సుందరీకరణ పేరుతో దాన్ని కబ్జా చేశారని, దీని ఫలితంగా సహజ పర్యావరణ వ్యవస్థ, నీటి వనరులకు ముప్పు ఏర్పడుతుందని అన్నారు. కాబట్టి అక్రమ ఆక్రమణల నిజానిజాలను తెలుసుకోవడానికి ప్రభుత్వ భూములను కాపాడడానికి వెంటనే కూకట్‌పల్లి వచ్చి ఆక్రమణల మీద నోటీసులు ఇచ్చి కూల్చివేయాలన్నారు. ఆక్రమణలకు అప్పటి పరిస్థితుల్లో అనుమతులు ఇచ్చిన అధికారుల్ని విచారణ జరిపి, వారిపై తక్షణమే చర్య తీసుకోవాలని ఈ సత్యం శ్రీరంగం హైడ్రా కమీషనర్ రంగనాథ్‌కు వినతి పత్రం అందజేశారు.

టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ఘనంగా 'జాతీయ క్రీడా దినోత్సవ' వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లలో గురువారం హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధ్యాన్ చంద్ చిత్రపటానికి టీవీఆర్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి ఆదేశాల మేరకు 'టీవీఆర్ మోడల్ హై స్కూల్ ', 'సత్యవాణి విద్యానికేతన్ ' స్కూల్ ల క్యాబినెట్ విద్యార్థిని విద్యార్థులతో వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో.. స్పోర్ట్స్ టార్చ్ వెలిగించి.. అపురూప, ఎస్ఆర్ నాయక్ నగర్ కాలనీలలో ర్యాలీ నిర్వహించారు. 'వన్ టీం వన్ డ్రీమ్' 'డు వామప్ బి హెల్తి' 'ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్ ధ్యాన్ చంద్ ఇండియా స్టార్' వంటి నినాదాలతో కాలనీలు హెూరెత్తాయి. మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణ, సంకల్పం ఉంటే ప్రతి విద్యార్థి కూడా ఒక గొప్ప ఆటగాడిగా తయారవుతారన్నారు. దేశంలోని దేశంలోని క్రీడాకారు లందరికీ ధ్యాన్ చంద్ స్ఫూర్తి అని కొనియాడారు. ఆయనను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని దేశానికి పథకాలు సాధించే క్రీడాకారులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. మేజర్ ధ్యాన్‌చంద్ హాకీ క్రీడాలో అతిముఖ్యుడు ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. క్రీడల వల్ల మానసిక, శారీరక ఉల్లాసము పొందవచ్చుని, ప్రతి రోజు 30 నిమిషాలు ఆడుకోవాలని, శారీరక ధృడత్వాన్ని పొందాలని తెలిపారు. క్రీడలతోపాటు విద్యా విజ్ఞానం కూడా పెంపొందించుకోవాలని సూచించారు. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ టి.కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సూరా రవిచంద్ర రెడ్డి, విద్యార్థిని విద్యార్థుల స్ఫూర్తిని, వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు స్కూల్ క్యాబినెట్ స్టూడెంట్స్ బ్యాండ్ ట్రూప్ పాల్గొన్నారు.

ఏఎస్ఓను సత్కరించిన సీపీఐ కార్యదర్శి



నవతెలంగాణ-బాలానగర్

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఎస్ఓను సీపీఐ కార్యదర్శి జి. కృష్ణ శాలువాతో సత్కరించారు. కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడలోని పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారిగా కళ్యాణ్ బాధ్యతలు గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా బాలానగర్ సీపీఐ కమిటీ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ, మనోచారి తదితరులు ఆయన కార్యాలయంలో కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హైడ్రా కమిషనర్ సుడిగాలి పర్యటన..

● 15 చెరువుల అక్రమణ పై ఫిర్యాదులు రావడంతో అక్కడికి వెళ్లిన ఏవి.రంగనాథ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసీ పరిధిలో హైడ్రా కమిషనర్ ఏవి.రంగనాథ్ మీడియాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గురువారం సాయంత్రం సుడిగాలి పర్యటన చేశారు. నగర శివారులోని 15 చెరువుల అక్రమణ పై ఫిర్యాదులు రావడంతో కమిషనర్ అక్కడికి వెళ్లారు. పాక్స్ సాగర్, దులపల్లి, అశోక్ విల్లాస్ దగ్గర నాలా కబ్జాను పలు చెరువులను ఆయన పరిశీలించారు. చెరువుల కబ్జాలపై స్థానికుల ఫిర్యాదుతో మంచి స్పందన వచ్చినట్లుగా కనిపించింది. ఈక్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ కొంపల్లి మునిసిపల్ కమిషనర్, ఇరిగేషన్ డిఓ, రెవిన్యూ అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. హైడ్రా కఠిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

వి.నర్సింగ్ రావు ప్రమాణస్వీకారం



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శ్రీ మల్లికార్జున స్వామి (శివాలయం) కమిటీ చైర్మెన్‌గా వి.నర్సింగ్ రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కమిటీ చైర్మెన్, సభ్యులు ఆలయ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ప్రస్తుతం పాత శివాలయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సహకారంతో కమిటీ సభ్యులు ధూప,దీప నైవేద్యాలకు స్వంత నిధులు సమకూర్చి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ మేరకు చైర్మెన్‌తో పాటు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కె.పుష్పారెడ్డి, టీపీసీసీ సెక్రటరీ ప్రోటోకాల్ కమిటీ సభ్యులు సూరజ్ కుమార్ తివారి, మాజీ కౌన్సిలర్, డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య, శివ గౌడ్ తదితరులు, పాల్గొన్నారు.

ఆలయంలో 23వ కళ్యాణ మహెూత్సవం



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో సగర ఉప్పర సంఘం ఆధ్వర్యంలో.. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి 23వ కల్యాణ మహెూత్సవ కార్యక్రమానికి జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక హెూమంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు డి.కృష్ణమూర్తి, నర్రా దేవేందర్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మెన్ ఎ.రాజ సాగర్, సగర సంఘం అధ్యక్షులు డి.లోకేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి ఎం.జానకి రాములు సాగర్, కోశాధికారి ఎ.రవి సాగర్, ఇందిరా నగర్ అధ్యక్షులు గిరి సాగర్, ప్రధాన కార్యదర్శి అర్జున్, కోశాధికారి రాజుతో పాటు స్థానిక నాయకులు బంగారయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు అన్నారు. కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని 9వ ఫేస్లో గల శ్రీశ్రీశ్రీ విజయ గణపతి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, దంపతులు పాల్గొని మండప దేవత హెూమములు, మూలమంత్ర హెూమములు, పూర్ణాహుతి, వసంతోత్సవ కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మూడు రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించి, గురువారం అన్నదాన కార్యక్రమం చేశామని తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందారన్నారు. స్వామి వారి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తాగునీటి సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్



నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గుంటి జంగయ్య నగర్ కాలనీలో డ్రయినేజీ పనులను చేస్తుండగా తాగునీటి పైపులైను పగిలిపోయింది. దీంతో కాలనీవాసులు ఈ విషయాన్ని స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డికి తెలియజేశారు. స్పందించిన ఆయన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పగిలిపోయిన పైపులైను స్థానంలో కొత్త వాటిని అమర్చారు. దీంతో కాలనీవాసులు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ కృష్ణ, సిబ్బంది, కాలనీవాసులు సుజాత తదితరులు పాల్గొన్నారు.

హయత్‌నగర్

ఇన్‌స్పెక్టర్‌గా నాగరాజు గౌడ్



నవతెలంగాణ-హయత్‌నగర్

హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా నాగరాజు గౌడ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. 2009 బ్యాచ్‌కు చెందిన నాగరాజు రాచకొండ కమిషనరేట్‌లోని మాడ్గుల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి బదిలీపై హయత్‌నగర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఇన్‌స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ వచ్చే వినాయక చవితి పండుగను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు.రౌడీ షీటర్లు, పాత నేరస్తులపై నిఘా ఉంటుందన్నారు.

వినాయక చవితి సందర్భంగా అధికారులతో సమీక్ష



నవతెలంగాణ - ఎల్బీనగర్

రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా హయత్‌నగర్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారుల్లో గణపతి విగ్రహాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చెట్ల కొమ్మలను తొలగించాలన్నారు. కాలనీలలో గుంతలుగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేయాలని, వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చూసుకోవాలని సూచించారు. వినాయక మండపాల వద్ద శుభ్రతగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఈఈ రమేష్ బాబు, స్ట్రీట్ లైట్స్ ఏఈ జగన్నాథం, లా అండ్ ఆర్డర్ ఎస్ఐ ఏడుకొండలు, హార్టికల్చర్ మేనేజర్ మేధ, కరెంట్ ఏఈ రణధీర్, ఎంటమాలజీ ఏఈ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

సెప్టెంబర్ 10లోగా పనులు పూర్తి చేయాలి



- ఇప్పటి వరకు 306 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు పూర్తి
- ప్రభుత్వ పాఠశాలల్లో షిఫ్ట్ విధానం లేకుండా చూడాలి
- పనిచేయని డిప్యూటీ ఐవోఎస్‌లకు షోకాస్ నోటీసులు : హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మిగిలిన పనులను వచ్చేనెల 10లోగా పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ప్రత్యేక అధికారులు, డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఐవోఎస్‌లు, డీఈలతో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆదర్శ పాఠశాలలో భాగంగా 384 పాఠశాలల్లో పనులు చేపట్టగా.. ఇప్పటివరకు 306 పాఠశాలల్లో పనులు పూర్తయినవని, 78 పాఠశాలల్లో పనులు 80 శాతం పురోగతిలో ఉన్నాయన్నారు. మిగిలిన పనులను వచ్చేనెల 10లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టిన తాగునీరు సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యుత్, రిపేర్ తదితర పనులను ప్రత్యేక అధికారులు, డిప్యూటీ ఈవోలు, ఐవోఎస్‌లు క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యత ప్రమాణాలను తనఖీ చేయాలన్నారు. డిప్యూటీ ఐవోఎస్‌లు పాఠశాలలను సందర్శించి పాఠశాలల్లో ఉన్న సమస్యలను, పరిస్థితులను పరిశీలన చేయాలని,



ఎఫ్ఆర్ఎస్ 100శాతం నమోదయ్యేలా.. విద్యార్థులు హాజరు శాతం పెరిగేలా చూడాలన్నారు. ప్రత్యేక అధికారులు పాఠశాలను సందర్శినప్పుడు ఎఫ్ఆర్ఎస్, అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్ అప్‌డేట్, కాంప్లెక్స్ హెచ్ఎం, ఎమ్ఎస్‌వోల సందర్శన, ఏపీసీలో మిగిలిన 78 పాఠ శాలలో పనులు వచ్చేనెల 10 కల్లా పూర్తయ్యేలా చూడాలన్నారు.

అనంతరం విద్యాశాఖపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు విద్యార్థుల హాజరు శాతం పెంచుటకు కృషి చేయాలని తెలిపారు. పనితీరు సరిగా లేని డిప్యూటీ ఐవో ఎస్‌లు బండ్లగూడ లక్ష్మణ్ సింగ్, షేక్ పేట్ యా దగిరి, బహదూర్‌పూర-2, (ఈబీ) ఖలీల్ అహ్మద్, బహదూర్ పుర కుల్దీప్ కౌర్, ఆసిఫ్‌నగర్, ఎండి ముస్తఫాలకు షోకాస్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డీఈవోను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.రోహిణి, ప్రత్యేక అధికారులు, డిప్యూటీ ఈవోలు, ఐవోఎస్‌లు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం కమిటీలో వనస్థలిపురం భక్త సమాజం, సంస్కార భారతి సంయుక్తంగా గురువారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై మాట్లాడారు. తెలుగు భాషా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రతి సంవత్సరం ఆగస్టు 29న తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. మన భాషాభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయులను స్మరించుకుందామని, అమ్మభాషకు సేవ చేసిన తెలుగు పెద్దలకు కృతజ్ఞతలు చెబుదామని పేర్కొన్నారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ మన భాషను సుసంపన్నం చేసుకుందామని తెలిపారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని ముందు తరాలకు అందించే బృహత్తర బాధ్యత తీసుకుందామన్నారు. అదే వారికి మనమిచ్చే ఘననివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్‌వి ఆర్ కె మూర్తి, కార్యదర్శి సూర్య ప్రకాష్, డాక్టర్ శివరామ ప్రసాద్, బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మంగపతిరావు, సంస్కార భారతి వనస్థలిపురం శాకాధిపతులు సిరిపురం అప్పారావు, కన్యక పరమేశ్వరి దేవాలయ కార్యదర్శి వేముల జయరాం, బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శేషాచలపతి, ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ కృష్ణాది శేష, జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షులు భావన శ్రీనివాస్, నాయకులు విజయ్ నేత, సంగమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ రోడ్డుకు మోక్షం



- రూ.కోటి 25లక్షలతో రోడ్డు నిర్మాణం
- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీకి హెచ్ఎండీఏ నిధులు రూ.40 కోట్లు మంజూరు కాగా.. అందులో 1కోటి 25 లక్షల రూపాయలు నిధులు బాలాపూర్ రోడ్డుకు మంజూరు చేయడం జరిగిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులను వినాయక చవితి పండుగ ప్రారంభం కాకముందే పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఒక్క పైసా అయిన నిధులు ఇచ్చారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన నిధులతోనే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడ కూడా రూపాయి నిధులు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. కొంత మంది రాజకీయ దురుద్దేశంతోనే ప్రజలలో సింపతి సంపాదించాలని తప్పుడు వార్తలను ప్రజలకు చేరవేయాలని ధీమాతో నిధులు నేను తెచ్చాను నేను తెచ్చానని అంటున్నారని.. నిధులు ఎక్కడి నుంచి తెచ్చారు, ఎట్లా తెచ్చారు ప్రజలందరికీ చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి



నవతెలంగాణ - సిటీబ్యూరో

వ్యావహారిక భాష కోసమై తన జీవితమంతా ధారబోసిన గిడుగు రామ్మూర్తి పంతులు 161వ జయంతి కార్యక్రమాన్ని హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షతన విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. భాషలోని అన్ని వాగ్రూపాలకు సముచిత గౌరవం లభించాలని, అన్ని మాండలికాలు గౌరవనీయమే అని అనేక పండితులను ఒప్పించి వ్యావహారిక భాషకు గౌరవాన్ని లభింపజేసిన గొప్ప భాషా సంస్కర్త అని ఆచార్య పిల్లలమర్రి అభివర్ణించారు. తెలుగు శాఖ అధ్యాపకులు ఆచార్య డి విజయలక్ష్మి గిడుగు రామ్మూర్తి పంతులు ఆనాటి గురజాడ, శ్రీనివాస అయ్యంగార్లతో కలిసి తెలుగు భాష సమున్నతి కోసం ఏ రకంగా కృషి జరిపారో సోదాహరణంగా వివరించారు. డాక్టర్ బాణాల భుజంగ రెడ్డి మాట్లాడుతూ తన సమకాలం నాటి పండితులలో సహితం వారనుకునే గ్రాంథికరూపాలు లేవని అనేక వ్యవహారిక రూపాలు వాడాల్సిన పరిస్థితి నెలకొన్నదని అందుకే వ్యర్థంగా గ్రాంథిక రూపాలను వాడి భాషకు చెడు చేయకూడదని, వ్యవహారిక భాష కోసమై ఆయన రచించిన పండిత భిషక్కుల భాషా బేషజం లాంటి పుస్తకాలలోని విశేషాలను సోదాహరణంగా వివరించారు. కార్యక్రమంలో ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య గోన నాయక్, ఆచార్య వారిజారాణి, ఆచార్య వి త్రివేణి, డాక్టర్ భూక్య తిరుపతి, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ బాశెట్టి లతా పరిశోధక విద్యార్థులు పాల్గొని గిడుగు రామ్మూర్తి పంతులు గారికి ఘనంగా నివాళులర్పించారు.

తెలంగాణ ఇసుక లారీ యజమానుల సమావేశం



నవతెలంగాణ -వనస్థలిపురం

వనస్థలిపురం ఆటోనగర్‌లో తెలంగాణ రాష్ట్ర ఇసుక లారీ యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ అధ్యక్షతన గురువారం ఆ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యాదయ్య గౌడ్ మాట్లాడుతూ ఇసుక రీచ్‌లలో అక్రమ వసూళ్ళి అరికట్టాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోదామని అన్నారు. నూతన తెలంగాణ రాష్ట్ర ఇసుక లారీ యజమానుల సంఘం జనరల్ సెక్రెటరీగా నొప్పిడి శ్రీనివాస్ రెడ్డిని నియమించినట్టు తెలిపారు. సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం లారీ యజమానుల సమస్యలే ఎజెండాగా ముందుకు సాగాలి అని అన్నారు. నేను నా వంతుగా నిరంతరం సమస్యలపై పోరాటం చేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం జనరల్ సెక్రటరీ నొప్పిడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నా మీద నమ్మకంతో తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ సమావేశంలో చెరుకు మధు గౌడ్, సుర్వి శేఖర్, పందుల యాదగిరి గౌడ్, నాది బద్రి గౌడ్, శ్రావణ్ గౌడ్, సుర్వి శేఖర్ గౌడ్, పెద్దగోని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



నవతెలంగాణ - హయత్‌నగర్

విఖ్యాత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపల్ డా. కె.జ్యోత్స్నప్రభ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడల వలన శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా కలుగుతుందని అన్నారు. క్రీడల వలన దేశభక్తి, జాతీయస్ఫూర్తి అలవడుతాయని నక్క శ్రీనివాస్ యాదవ్ అన్నారు. విద్యార్థులందరూ క్రీడల్లో కూడా ముందుండాలని ఆకాంక్షించారు. కళాశాల వ్యాయామ అధ్యాపకురాలు కె.అనిత ఈ నెల 22 నుండి 28 వరకు వారం రోజుల పాటు విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. మరొక వ్యాయామ అధ్యాపకులు డా.కె.సురేష్‌రెడ్డి బహుమతులను సమకూర్చారు. విజేతలకు క్రీడాదినోత్సవ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డా.బి.నరసింహ, సీనియర్ అధ్యాపకులు డా. ఎస్.సుబ్రహ్మణ్యం, చరిత్ర అధ్యాపకులు వెంకటేశ్వర్లు, రాజనీతిశాస్త్ర అధ్యాపకులు యాదగిరిరెడ్డి, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సాంస్కృతిక రంగంలో

రాగ రాగిణి సోదరీమణులు ప్రత్యేకులు



నవతెలంగాణ-కల్చరల్

రాగ రాగిణి సాంస్కృతిక సేవా సంస్థ నిర్వాహకులు రమణ కుమారి, సుబ్బ లక్ష్మి సోదరీమణులు సాంస్కృతిక రంగంలో ప్రత్యేక గుర్తింపు కలవారని వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు ప్రశంసించారు. వారు ఉత్తమ నాణ్యమైన కార్యక్రమాలు సమర్థతతో నిర్వహిస్తారని తెలిపారు. శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా లలిత కళా వేదిక పై రాగ రాగిణి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ సినీ గీత కదంబం కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ గాయని రమణ కుమారి సహా గాయకులు శశి రేఖ, మల్లాది ఉష, సుబ్రహ్మణ్యం, దినకర్ రావు, కమలాకర రావు, ప్రభు కుమార్, రామ కుమార్‌లతో కలసి నాటి ఘంటసాల సుశీల జానకి సినిమాలో పాడిన పాటలతో పాటు నేటి బాలు చిత్ర తదితరులు పాడిన పాటలు సుమధురంగా ఆలపించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వంశీ రామరాజు పాల్గొని మాట్లాడుతూ నాటి సుశీల పాటలు రమణ కుమారి హృద్యంగా పాడ గలరని అభినందించారు. సంస్థ కార్యదర్శి సుబ్బ లక్ష్మీ నివేదిక సమర్పించారు.

అనురాగ్ యూనివర్సిటీ అక్రమాలపై హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-హయత్‌నగర్

అనురాగ్ యూనివర్సిటీ అక్రమాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు గురువారం సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాంధీ నాయక్ ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా గాంధీ నాయక్ మాట్లాడుతూ హైడ్రా పరిధిలోని వెంకటాపురం గ్రామం, ఘట్కేసర్ మండలం, మేడ్చల్ జిల్లా పరిధిలో సర్వే నెంబర్ 813లో అనురాగ్ యూనివర్సిటీని అక్రమంగా బహుళ అంతస్తులతో నిర్మించారని, అలాగే నీలిమ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌ను చెరువును ఆక్రమించి నిర్మించారని ఆరోపించారు. ఈ నిర్మాణలపై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరశురాం, రవి నాయక్, గణేష్ నాయక్, వీకే రంగారెడ్డి, వెంకన్న, వెంకట్ రెడ్డి, గిరి, శ్యాం ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ తహసీల్దార్‌కు సన్మానం



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల తహసీల్దార్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఇందిరా దేవిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూల బొకేను అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురు కొన్ని భూ సమస్యలను తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. అందుకు తహసీల్దార్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. దావూద్ ఖాన్ గూడ సర్వే నెంబర్ 02 భూ బాధితుల తరుపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తహసీల్దార్‌ను సన్మానించిన వారిలో కర్రె రమేష్, ఉమాకాంత్, సురేష్, పుట్టగళ్ల శ్రీనివాస్, గుడ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బాలాపూర్ తహసీల్దార్‌గా ఇందిరాదేవి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల తహసీల్దార్‌గా ఇందిరా దేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ మాధవి రెడ్డి సీసీఎల్ఏ హెడ్ ఆఫీస్‌కు బదిలీపై వెళ్లిగా.. హెడ్ ఆఫీస్‌లో పనిచేసిన ఇందిరాదేవి బదిలీపై బాలాపూర్ మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడ ప్రభుత్వ భూములను ఆక్రమించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు.

రాచకొండ
కమిషనరేట్‌లో భారీ బదిలీలు

అప్పుడు ఎన్నికల కోడ్ ఎఫెక్ట్.. ఇప్పుడు పొలిటికల్ ఎఫెక్ట్ అని వినబడుతున్న గుసగుసలు

నవతెలంగాణ - హయత్ నగర్

రాచకొండ కమిషనరేట్ పరిధిలో 19 మంది ఇన్‌స్పెక్టర్లు, 10మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఉత్త ర్వులు జారీచేశారు. ఎన్నికలు ముగిశాక ఎల్బీనగర్, హయత్‌నగర్, మాడ్గుల్, చౌటుప్పల్, చర్లపల్లి పోలీస్ స్టేషన్‌లకు నూతనంగా ఇన్‌స్పెక్టర్లు బాధ్యతలు స్వీక రించి ఆరు నెలలు గడిచాయి. పైనున్న స్టేషన్ ఇన్‌స్పెక్టర్లు కనీసం ఎలాంటి ఆరోపణలు లేకుండా ఉంటే పోలీస్ రూల్ ప్రకారం రెండేండ్లు విధులు నిర్వహించాలి. కానీ ఆరు నెలలకే బదిలీ కావడంతో ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ ఎఫెక్ట్.. ప్రస్తుతం పొలిటికల్ ఎఫెక్ట్ అని.. పోలీస్ వర్గాలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం మారినా పోలీసులపై రాజకీయల జోక్యం మారాలని పలువురు కోరుతున్నారు.

బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తనిఖీలు







నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 రోజుల వ్యవధిలో రెండు హత్యలు జరిగిన నేపథ్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. యువత పెడదారిన పడకుండా, వారిని దారిలో పెట్టాలనే ఆలోచనతో రాచకొండ కమిషనర్ ఆదేశంతో మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి నేతృ త్వంలో బాలాపూర్ (డిఐ) డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మధు ఆధ్వర్యంలో చబూత్ర మిషన్, నైట్ పెట్రోలింగ్ బాలాపూర్ పరిధిలో ఉన్న షాహీన్ నగర్, బిస్మిల్లా కాలనీ, వాదీ ఏ ఒమర్, వాదీ ఏ షాలేహీన్, క్యూబా కాలనీ, స్మశాన వాటికలలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐ మధు మాట్లాడుతూ కొంత మంది యువకులను అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చి పంపివేసినట్టు తెలిపారు. మరికొందరికి హెచ్చ రికలు ఇవ్వడం జరిగింద న్నారు. మధ్య కాలంలో యువత మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని, కొన్ని షాప్‌లకు నోటీసులు ఇస్తూ వారికి జరిమానా విధించినట్టు తెలిపారు. గంజాయి పీలుస్తున్న మందుబాబులను గుర్తించి, వారికి కౌన్సి లింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఎవరైన అనుమానస్పం దంగా కనిపించిన, చెడ్డ సాహసాలు పట్టిన తల్లీ తండ్రులు వెంటనే 100కు డైల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఎల్బీనగర్, సరూర్ నగర్ సర్కిల్‌లో
నిలిచిపోయిన బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు..



నవతెలంగాణ-ఎల్బీనగర్

జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోన్ పరిధిలోని సరూర్‌నగర్, ఎల్బీనగర్ సర్కిల్స్‌లోని డివిజన్‌లో 5 రోజుల నుండి బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు జారీ ప్రక్రియ నిలిచిపోయింది. ఉన్నతాధికారులకు తెలియకుండానే అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌ను బర్త్ అండ్ డెత్ జారీ చేసే బాధ్యత నుండి తొలగించారు. దీంతో ఐదు రోజుల నుండి బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్ ప్రక్రియను నిలిపివేశారు. బాధితులు కార్యాలయం ఎదుట పడిగాపులు కాస్తున్నారు. అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గత కొద్ది రోజులుగా బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. సక్రమంగా జరుగుతున్న ప్రక్రియను కొనసాగించకుండా కొత్తగా వచ్చిన ఏఎంహెచ్ఓ బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు జారీ చేసే అధికారం తనకే కావాలని వ ట్టు బ ట్టి బాధ్యతలు తీసుకుంది. ఏఎంసీ శ్రీనివాస్ నుండి బాధ్యతలను తీసుకున్నారు. సీఎంఓ నుండి డిజిటల్‌కి రాకపోవడంతో ఎల్బీనగర్, సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని డివిజన్‌లో బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు జారీ చేయడానికి అవకాశం లేకుండా పోయింది. బాధితులు ఐదు రోజులుగా సర్కిల్ కార్యాలయం చుట్టూ పడిగాపులు కాస్తున్న తాము ఏమీ చేయలేమని డిజిటల్ కీ వస్తేనే సర్టిఫికెట్స్ ఇస్తాము అంటున్నారు. ఉన్నతాధికారి నుండి డిజిటల్ కీ వచ్చేంత వరకు వేచి చూడాలని బాధితులను తిప్పి పంపుతున్నారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండానే ఏఎంసీ శ్రీనివాస్‌ను బర్త్ అండ్ డెత్ సెక్షన్ నుండి తొలగించారు.

శ్రీనివాసన్‌ను బాధ్యతలు నుండి తొలగించి కొత్తగా వచ్చిన ఏఎంహెచ్ఓకు చీఫ్ మెడికల్ ఆఫీసర్ బాధ్యతలు అప్పగించినారు. డిజిటల్ కీ ఇవ్వడం అధికారులు మర్చిపోయారు. బర్త్, డెత్ సర్టిఫికెట్స్ జారీ చేయలేకపోతున్నారు. ఎల్బీనగర్, సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని సరూర్‌నగర్, ఆర్కేపురం, కొత్తపేట, చైతన్యపురి, లింగోజిగూడ, చంపాపేట్, హస్తినాపురం, వనస్థలిపురం, డివిజన్ పరిధిలో బర్త్, డెత్ సర్టిఫికెట్స్ జారీ ప్రక్రియ నిలిచిపోయింది. డిజిటల్ కీ వచ్చేది ఎప్పుడు.. సర్టిఫికెట్స్ ఇచ్చిదే ఎప్పుడో.. అర్థం కానీ పరిస్థితి జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ పరిధిలో నెలకొన్నది. ఉన్నతాధికారులు వెంటనే డిజిటల్ కీ సమస్యను పరిష్కరించి వెంటనే బర్త్, డెత్ సర్టిఫికెట్స్ జారీ చేసే విధంగా చూడాలని బాధితులు కోరుకుంటున్నారు.

హయత్ నగర్ సర్కిల్‌లో ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-హయత్ నగర్

హయత్ నగర్ సర్కిల్ పరిధిలో గురువారం గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ ఎలిమినేట్ చేయడానికి అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, స్వచ్ఛ ఆటో డ్రైవర్లకు ఇంటింటికి వెళ్లి చెత్త స్వీకరించాలని శానిటేషన్ అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. హయత్‌నగర్ సర్కిల్‌లో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. నాగోల్, మన్సూరాబాద్ డివిజన్‌ల పరిధిలలో గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ కనిపించకుండా మూడు నాలుగు సార్లు చెత్తను తొలగించేలా ఆదేశించారు.ఇందులో భాగంగా అంటువ్యాధులు ప్రబలకుండా ఉండడానికి కాలనీలలో, బస్తీలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య, మహమూద్ షేక్, డిప్యూటీ కమిషనర్, ఎస్.డబ్ల్యూ.ఎం, ఎల్బీనగర్ జోన్ నీలిమ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.డబ్ల్యూ.ఎం, సానిటరీ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, రాంకీ అధికారులు పాల్గొన్నారు.



బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డు అందుకున్న ఎస్సై సత్యనారాయణ..

నవతెలంగాణ-హయత్‌నగర్

ఎర్ర చెరువు,నీలం చెరువు కబ్జాలపై హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-హైదరాబాద్ డెస్క్

హడలెత్తిస్తున్న హైడ్రా శీర్షిక పేరుతో బుధవారం నవతెలంగాణ దినపత్రికలో వార్త ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలోని ఎర్ర చెరువు,గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని నీలం చెరువులోని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.

పూడూరు గ్రామంలోని ఎర్ర చెరువు కబ్జాలపై గతంలో వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఇరిగేషన్ అధికారులు విచారణ చేసి కబ్జాలను గుర్తించారు. ఎర్ర చెరువు బఫర్ జోన్‌లో మహీంద్రా లాజిస్టిక్స్ వారు అక్రమ నిర్మాణాలు చేపట్టారని గుర్తించి 2021లో అప్పటి ఇరిగేషన్ డివిజన్ ఇంజనీర్ కె.కె.సురేష్ తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఛైర్మెన్ నైనా తాహసిల్దార్ కు లేఖ రాశారు.అయినప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కబ్జాలు అలాగే ఉన్నాయి. సర్వే నంబర్లు 320,328పిలో 43ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఎర్ర చెరువులోని కబ్జాలను తొలగించాలని పలువురు గ్రామస్తులు బహిరంగంగా డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా హైడ్రా కమి షన్ మే డ్చల్ మం డల పరి ధిలోని చెరువు కబ్జాలపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



పేదలకు హైడ్రా నోటీసులు ఇవ్వడమేంటి..?

- ఎంపీ ఈటల రాజేందర్

నవతెలంగాణ-కంటోన్మెంట్

పేదలకు హైడ్రా నోటీసులు ఇవ్వడమేంటని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో గల హస్మత్ పేటలోని, బోయిన్ చెరువు సమీపంలో నివసిస్తున్న పేదలకు ఎఫ్‌టీఎల్ , బఫర్ జోన్ స్థలాల్లో నివసిస్తున్నారని మూడు రోజుల క్రితం బాలానగర్ మండల తహసీల్దార్ నోటీసులు జారీ చేశారు. సుమారు 125 మందికి ఈ నోటీసులు అందాయి. దాంతో ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు, స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ తదితరులను వారు ఆశ్రయించారు. ఎంపీ ఈటల రాజేందర్ గురువారం బోయిన్ చెరువును సందర్శించి బాధితులను కలిశారు

ఈ సందర్భంగా విలేకరులతో ఎంపీ మాట్లాడుతూ బోయిన్ చెరువు వద్ద 125 కుటుంబాలు, అల్వాల్ చెరువు వద్ద 120 కుటుంబాలు ఎన్నో ఏండ్ల నుంచి ఇక్కడ నివసిస్తూ కూలి పనులు చేసుకుంటూ బతుకుతున్నారని తెలిపారు. చెరువుల పరిరక్షణ కోసం సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం సబబే కానీ పేదల విషయంలో తీసుకుంటున్న చర్యలపై ఆలోచించాలన్నారు.

గతంలోనూ ఎంతోమంది సీఎంలు చెరువుల అభివద్ధి కోసం పని చేశారన్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం వారే చెరువులను కాపాడుతున్నట్టుగా చేస్తుండటం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చేసి ప్రచారం చేసుకున్నారన్నారు. కానీ వందల మంది పేదవారికి నోటీసులు ఇచ్చారన్నారు. ఎంపీతో పాటు కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్, నాయకులు మాధవరం కాంతారావు,ఎనుగుల తిరుపతి, బీజేపీ కూకట్ పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర నేత ఎనుగుల తిరుపతి, బీజేపీ నాయకులు సంతోష్ గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

IN THE COURT OF THE HONOURABLE PRL.JUNIOR CIVIL JUDGE
AT : WANAPARTHY
I.A. NO 62 OF 2024
IN
O.S. No.22 of 2016

BETWEEN :-
Smt.Alivelu and others ...Petitioners/plaintiffs
AND
Smt.Badramma and others ...Respondents/Defendants

కోర్టు వారి నోటీసు

To,
8.S.Nageswar Reddy S/o S.Rami Reddy Age;62 years,Occupation Advocate R/o H.No.802 MSI Old MLA Quatars,Hydarguda Haydarabad.
9.Smt.Thatagiri Aruna W/o T.Rajasekar Reddy Age;57 years Occupation;House Hold R/o H.NO.505 Sai Balaji Tower,Kavuri Hills Madapur,Haydarabad.
10.Smt.Narva Anuradha W/o S.Raghunatha Reddy Age;61 years,Occupation;House hold R/o Flat No.204 Sai Balaji Tower Kavuri Hills Madapur, Haydara bad.
11.Smt. E.Aruna Reddy W/o E.Mohan Reddy Age;63 years, Occupation;House hold R/o Flat No.201 Sriram Residency Konda pur Haydarabad.
12.Smt. Narahari Sarala W/o Narahari Tirupathi Reddy age;35 Occ;House Hold R/o Plot No.402 plot No H4,and H5 Pinnacle Metropolis;pachavathi Colony Manikonda of Hyderabad Ranga - reddy 5000089.

ఇందుమూలంగా పై వ్యక్తికి తెలియజేయటం ఏమనగా **Petitioners** పై కోర్టులో మరియు పై దావాలో **implead petition** వేసి ఉన్నారు. అట్టి దావాలో మీకు చాలా సార్లు కోర్టు నుండి నోటీసులు పంపినప్పటికి మీరు ఉద్దేశపూర్వకంగా తిరస్కరిస్తున్నారు.కావున ఈ బహిరంగ ప్రకటన ద్వారా సమన్లు/నోటీసులు పంపడమైనది.పై కేసు తేది:4.09.2024 నాడు వాయిదా వేయబడి ఉన్నది. ఇట్టి వాయిదా తేదీ నాడు ఉదయం 10.30 నిమిషాలకు మీరు గాని,మీ అనుమతి పొందిన వ్యక్తి ద్వారా గాని హాజరు కాగలరు మరియు జవాబు వేయడలరు లేని పక్షంలో పై దావా లో మీకు వ్యతిరేకంగా తీర్పు నిర్ణయించబడుతుంది.

కోర్టు వారి ఉత్తర్వులు
D. భారత్ కుమార్
ఎండి.మహమూద్
న్యాయవాదులు
వనపర్తి.9394022382

IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE
AT : WANAPARTHY
I.A. NO 74 OF 2024
IN
O.S. No.24 of 2016

BETWEEN :-
Smt.Peddabai Laxmamma and others ...Petitioners/plaintiffs
AND
Kavali Boddanna and others ...Respondents/Defendants

కోర్టు వారి నోటీసు

To,
5.T.Yadi Reddy S/o AchiReddy Age;60 years,Occupation;Agriculture R/o H.No.10-21, Bagadur Guda of Shamshabad,R.R. District
6.Mudam Sathyanarayana Reddy S/o M.Janga Reddy Age;57 years,Occupation;Agriculture R/o H.No.6-2-5,Shamshabad,R.R District
7.S.Nageswar Reddy S/o S.Rami Reddy Age;62 years,Occupation Advocate R/o H.No.802 MSI Old MLA Quatars,Hydarguda Haydarabad.
8.Smt.Thatagiri Aruna W/o T.Rajasekar Reddy Age;57 years Occupation;House Hold R/o H.NO.505 Sai Balaji Tower,Kavuri Hills Madapur,Haydarabad.
9.Smt.Narva Anuradha W/o S.Raghunatha Reddy Age;61 years,Occupation;House hold R/o Flat No.204 Sai Balaji Tower Kavuri Hills Madapur, Haydara bad.
10.Smt. E.Aruna Reddy W/o E.Mohan Reddy Age;63 years, Occupation;House hold R/o Flat No.201 Sriram Residency Konda pur Haydarabad.
11.Smt. Narahari Sarala W/o Narahari Tirupathi Reddy age;35 Occ;House Hold R/o Plot No.402 plot No H4,and H5 Pinnacle Metropolis;pachavathi Colony Manikonda of Hyderabad Ranga - reddy 5000089.

ఇందుమూలంగా పై వ్యక్తికి తెలియజేయటం ఏమనగా **Petitioners** పై కోర్టులో మరియు పై దావాలో **implead petition** వేసి ఉన్నారు. అట్టి దావాలో మీకు చాలా సార్లు కోర్టు నుండి నోటీసులు పంపినప్పటికి మీరు ఉద్దేశపూర్వకంగా తిరస్కరిస్తున్నారు.కావున ఈ బహిరంగ ప్రకటన ద్వారా సమన్లు/నోటీసులు పంపడమైనది.పై కేసు తేది:4.09.2024 నాడు వాయిదా వేయబడి ఉన్నది. ఇట్టి వాయిదా తేదీ నాడు ఉదయం 10.30 నిమిషాలకు మీరు గాని,మీ అనుమతి పొందిన వ్యక్తి ద్వారా గాని హాజరు కాగలరు మరియు జవాబు వేయడలరు లేని పక్షంలో పై దావా లో మీకు వ్యతిరేకంగా తీర్పు నిర్ణయించబడుతుంది.

కోర్టు వారి ఉత్తర్వులు
D. భారత్ కుమార్
ఎండి.మహమూద్
న్యాయవాదులు
వనపర్తి.9394022382

IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE
AT : WANAPARTHY
I.A. NO 63 OF 2024
IN
O.S. No.21 of 2016

BETWEEN :-
Smt.Veeraipally Nirmala and others ...Petitioners/plaintiffs
AND
Kavali Boddanna and others ...Respondents/Defendants

కోర్టు వారి నోటీసు

To,
6.Mudam Sathyanarayana Reddy S/o M.Janga Reddy Age;57 years,Occupation;Agriculture R/o H.No.10-21,Shamshabad,R.R District
7.S.Nageswar Reddy S/o S.Rami Reddy Age;62 years,Occupation Advocate R/o H.No.802 MSI Old MLA Quatars,Hydarguda Haydarabad.
8.Smt.Thatagiri Aruna W/o T.Rajasekar Reddy Age;57 years Occupation;House Hold R/o H.NO.505 Sai Balaji Tower,Kavuri Hills Madapur,Haydarabad.
9.Smt.Narva Anuradha W/o S.Raghunatha Reddy Age;61 years,Occupation;House hold R/o Flat No.204 Sai Balaji Tower Kavuri Hills Madapur, Haydara bad.
10.Smt. E.Aruna Reddy W/o E.Mohan Reddy Age;63 years, Occupation;House hold R/o Flat No.201 Sriram Residency Konda pur Haydarabad.
11.Smt. Narahari Sarala W/o Narahari Tirupathi Reddy age;35 Occ;House Hold R/o Plot No.402 plot No H4,and H5 Pinnacle Metropolis;pachavathi Colony Manikonda of Hyderabad Ranga - reddy 5000089.

ఇందుమూలంగా పై వ్యక్తికి తెలియజేయటం ఏమనగా **Petitioners** పై కోర్టులో మరియు పై దావాలో **implead petition** వేసి ఉన్నారు. అట్టి దావాలో మీకు చాలా సార్లు కోర్టు నుండి నోటీసులు పంపినప్పటికి మీరు ఉద్దేశపూర్వకంగా తిరస్కరిస్తున్నారు.కావున ఈ బహిరంగ ప్రకటన ద్వారా సమన్లు/నోటీసులు పంపడమైనది.పై కేసు తేది:4.09.2024 నాడు వాయిదా వేయబడి ఉన్నది. ఇట్టి వాయిదా తేదీ నాడు ఉదయం 10.30 నిమిషాలకు మీరు గాని,మీ అనుమతి పొందిన వ్యక్తి ద్వారా గాని హాజరు కాగలరు మరియు జవాబు వేయడలరు లేని పక్షంలో పై దావా లో మీకు వ్యతిరేకంగా తీర్పు నిర్ణయించబడుతుంది.

కోర్టు వారి ఉత్తర్వులు
D. భారత్ కుమార్
ఎండి.మహమూద్
న్యాయవాదులు
వనపర్తి.9394022382

IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE
AT : WANAPARTHY
I.A. NO 61 OF 2024
IN
O.S. No.25 of 2016

BETWEEN :-
Smt.Alivelu Ramulamma and others ...Petitioners/plaintiffs
AND
Kavali Adivanna and others ...Respondents/Defendants

కోర్టు వారి నోటీసు

To,
6.S.Nageswar Reddy S/o S.Rami Reddy Age;62 years,Occupation Advocate R/o H.No.802 MSI Old MLA Quatars,Hydarguda Haydarabad.
7.Smt.Thatagiri Aruna W/o T.Rajasekar Reddy Age;57 years Occupation;House Hold R/o H.NO.505 Sai Balaji Tower,Kavuri Hills Madapur,Haydarabad.
8.Smt.Narva Anuradha W/o S.Raghunatha Reddy Age;61 years,Occupation;House hold R/o Flat No.204 Sai Balaji Tower Kavuri Hills Madapur, Haydara bad.
9.Smt. E.Aruna Reddy W/o E.Mohan Reddy Age;63 years, Occupation;House hold R/o Flat No.201 Sriram Residency Konda pur Haydarabad.
10.Smt. Narahari Sarala W/o Narahari Tirupathi Reddy age;35 Occ;House Hold R/o Plot No.402 plot No H4,and H5 Pinnacle Metropolis;pachavathi Colony Manikonda of Hyderabad Ranga - reddy 5000089.

ఇందుమూలంగా పై వ్యక్తికి తెలియజేయటం ఏమనగా **Petitioners** పై కోర్టులో మరియు పై దావాలో **implead petition** వేసి ఉన్నారు. అట్టి దావాలో మీకు చాలా సార్లు కోర్టు నుండి నోటీసులు పంపినప్పటికి మీరు ఉద్దేశపూర్వకంగా తిరస్కరిస్తున్నారు.కావున ఈ బహిరంగ ప్రకటన ద్వారా సమన్లు/నోటీసులు పంపడమైనది.పై కేసు తేది:4.09.2024 నాడు వాయిదా వేయబడి ఉన్నది. ఇట్టి వాయిదా తేదీ నాడు ఉదయం 10.30 నిమిషాలకు మీరు గాని,మీ అనుమతి పొందిన వ్యక్తి ద్వారా గాని హాజరు కాగలరు మరియు జవాబు వేయడలరు లేని పక్షంలో పై దావా లో మీకు వ్యతిరేకంగా తీర్పు నిర్ణయించబడుతుంది.

కోర్టు వారి ఉత్తర్వులు
D. భారత్ కుమార్
ఎండి.మహమూద్
న్యాయవాదులు
వనపర్తి.9394022382

IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE
AT : WANAPARTHY
I.A. NO 65 OF 2024
IN
O.S. No.20 of 2016

BETWEEN :-
Smt.Solipur Narayanamma ...Petitioners/plaintiffs
AND
Smt.Llithas others ...Respondents/Defendants

కోర్టు వారి నోటీసు

To,
7.S.Nageswar Reddy S/o S.Rami Reddy Age;62 years,Occupation Advocate R/o H.No.802 MSI Old MLA Quatars,Hydarguda Haydarabad.
8.Smt.Thatagiri Aruna W/o T.Rajasekar Reddy Age;57 years Occupation;House Hold R/o H.NO.505 Sai Balaji Tower,Kavuri Hills Madapur,Haydarabad.
9.Smt.Narva Anuradha W/o S.Raghunatha Reddy Age;61 years,Occupation;House hold R/o Flat No.204 Sai Balaji Tower Kavuri Hills Madapur, Haydara bad.
10.Smt. E.Aruna Reddy W/o E.Mohan Reddy Age;63 years, Occupation;House hold R/o Flat No.201 Sriram Residency Konda pur Haydarabad.
11.Smt. Narahari Sarala W/o Narahari Tirupathi Reddy age;35 Occ;House Hold R/o Plot No.402 plot No H4,and H5 Pinnacle Metropolis;pachavathi Colony Manikonda of Hyderabad Ranga - reddy 5000089.

ఇందుమూలంగా పై వ్యక్తికి తెలియజేయటం ఏమనగా **Petitioners** పై కోర్టులో మరియు పై దావాలో **implead petition** వేసి ఉన్నారు. అట్టి దావాలో మీకు చాలా సార్లు కోర్టు నుండి నోటీసులు పంపినప్పటికి మీరు ఉద్దేశపూర్వకంగా తిరస్కరిస్తున్నారు.కావున ఈ బహిరంగ ప్రకటన ద్వారా సమన్లు/నోటీసులు పంపడమైనది.పై కేసు తేది:4.09.2024 నాడు వాయిదా వేయబడి ఉన్నది. ఇట్టి వాయిదా తేదీ నాడు ఉదయం 10.30 నిమిషాలకు మీరు గాని,మీ అనుమతి పొందిన వ్యక్తి ద్వారా గాని హాజరు కాగలరు మరియు జవాబు వేయడలరు లేని పక్షంలో పై దావా లో మీకు వ్యతిరేకంగా తీర్పు నిర్ణయించబడుతుంది.

కోర్టు వారి ఉత్తర్వులు
D. భారత్ కుమార్
ఎండి.మహమూద్
న్యాయవాదులు
వనపర్తి.9394022382

PUBLIC NOTICE
(Purchase of House/Property)

it as to inform all the Pubic that my clients **Mr.RAVI MUNDRA S/O LATE SHRI PRAKASH MUNDRA,** aged about 24yrs, residence of Flat No: 504, Kuber Towers Shivarampally, Rajendra nagar Mande. Ranga Raddy District Telangana, have entered info an Sale Deed Bearing No 1704/2023, # 26-07-2023 SRO Shamshabad for the Purchase of House Dearing No 6-50/255/A1/A (Assessment No. 1202), in Survey Nos.265/17 admeasuring 605.00 square yards, or equivalent to 506.70 square meters, within built up area 100 St, ACC, Stuated at Narkhoda Village and Gram Panchayat, Shamashabad, Ranga Reddy District, Telangana State and Sale Deed Bearing No 1792/2023 dt 28 02-2023 SRO Shamshabad for the Purchase of House bearing No 6-50/255/A2/A (Assessment No.1228), in Survey Nos 256/ 1/ admeasuring 605.00 square yards, or equivalent to 505.78 square meters within built up aree 100 Stt. ACC, Situated at NARKHODA Village and Gram Panchayat, Shamashabad, Ranga Reddy District. Telangana State and Sale Deed Bearing No. 1795/2023 28. 02-2023 SRO Shamshabad. for the Purchase of House bearing No.6-50/255/A4/A (Assessment No. 1230), in Survey Nos 255/ 1/ admeasurmg 605 .00 square yards, or equivalent to 505.78 square melers, within built up aree 100 Sft, ACC, Situated at Narkhoda Village and Gram Panchayat, Shamashabad. Renge Reddy District, Telangana State and Sale Deed Bearing No.1793/2023, dt. 26-02-2023 SRO Shamshabad, for the Purchase of House beanng No.6-50/255/A3/A (Assessment No.1225), in Survey Nos 255/ 1/ admeasuring 605.00 square yarde or equivalent to 505.78 square meters within built up area 100 St., ACC, Situated at Narkhoda Village and Gram Panchayat, Shamashabad Ranga Reddy District, Telangana State, from its owner Mr.RAVI MUNDRA SIO SHIV PRAKASH, maident of 8-1-207/79 /501 Sin Tirumala Almod Apartment, Lal Bahadur Nagar Colony, Mallardevpally, Rajendra Nagar Mandal, Ranga Reddy District Telangana and paid a sum of amount towards advance sale consideration. Any person or persona having any objection for above said transaction may approach to my office with al relevant documents within (7) Ten days from the date of this publication, failing which no complaint shall be entertained and my client proceed for registration

K.SATYANARAYANA
Advocate
Budvel Village, Rajendranagar (M)
R.R.District. Ph.No.9440039317

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGES COURT; YADADRI BHUVANAGIRI DISTRICT;
AT: CHOUTUPPAL
O.S.NO. 198 OF 2024

BETWEEN:
Dharmapuri Sharada & 3 Others ...PLAINTIFFS
AND
The Tahasildar/The Mandal Revenue Officer, Bhoodan Pochampally Mandal & Another ...DEFENDANTS

To
All Concerned ...Defendant No.2

The Plaintiffs have filed the above suit vide O.S.No.198 of 2024 against you to "Grant a decree of declaration, declaring the Plaintiffs as absolute owners of the below mentioned suit schedule property, Consequentially, to grant a decree of declaration declaring the Plaintiff No.1, 2, 3 & 4 as legal heirs of Late Dharmapuri Yadagiri S/O.Late D.Balakrishna @ Rama kishtaiah and as legal heirs entitled to succeed the schedule property" and the suit is posted **to 10/09/2024** for your appearance. You are therefore, hereby directed to appear before this Hon'ble court on the above date **at 10.30 A.M.** either in person or through your counsel, failing which the Hon'ble court will pass appropriate orders in your absence as per law.

SCHEDULE OF PROPERTY

All that the H:No:4-143/1, constructed on plot bearing no.16, in Sy.No.197, consisting of two bed Rooms, one Hall, one Kitchen and open yard with toilets, admeasuring an extent of 153 Sq.yards, or equivalent to 127.92 Sq. Mtrs., situated at Deshmukhi village, Bhoodan Pochmapally Mandal, Yadadri Bhongir district, bounded by:

NORTH : Plot No.22
SOUTH : 25' Wide Road
EAST : Plot No.15
WEST : Neighbor's land

// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/-
M.A.IMRAN
Advocate
Flat No. 301, H:No: 6-3-1099/14, 15, Lake Melody, Raj Bhavan road, Somajiguda,Hyd-00082.
Ph.9966177443

BEFORE THE ARBITRATOR FOR CENTRAL CHENNAI CHIT FUND CASES COURT, INTEGRATED OFFICE COMPLEX FOR COMMERCIAL TAX AND REGISTRATION DEPARTMENT, GROUND FLOOR, VETERINARY HOSPITAL CAMPUS, ANNA SALAI, NANDANAM, CHENNAI-600 035.
ARC.No. 67/2024

Sree Gokulam Chit & Finance Company (P) Ltd., No.49, Arcot Road, Kodambakkam, Chennai-24. ...Disputant

VERSUS

MN ENTERPRISES. & Others
1.M N Enterprises, Rep by its Proprietor, Gopala Krishna.B, P.No.6, GMR Gardens, Near Suran Nagar, Turkapally, Boluram Secunderabad 500010.
2.Kavya C.S, W/o.Gopala Krishna.B, P.No.6, GMR Gardens, Near Suran Nagar, Turkapally, Boluram, Secunderabad-500 010.
3.Kondala Rao.B, S/o.Achaiah.B, P.No.6, GMR Gardens, Near Suran Nagar, Turkapally, Boluram Secunderabad- 500 010. ...Opponents

Take Notice that the above Arbitration case filed by Disputant Company for the recovery of Rs. 21,92,400/- together with further interest and case is posted on **24/09/2024.**

Therefore you are requested to appear before the learned Arbitrator for Chit Fund Cases, Central Chennai, Chennai-35 **on 24-09-2024 at 11:00 A.M** in person, failing which the above case will be heard and decided Exparte.

P.KARTHIKA,
ADVOCATE

IN THE COURT OF THE MACT CUM XXV ADDL CHIEF JUDGE CITY CIVIL COURT
AT: HYDERABAD
O.P.NO.1883 OF 2022

BETWEEN:
Sabavath Shanker ...PETITIONERS
AND
VIshwaroopa Enterprises &Others ...RESPONDENTS

TO
1.Vishwaroopa Enterprises, rep by Talasila Pradeep Age: 45 Yrs, Occ: Business, R/O: Flat No: 102, Sy No: 470/B Shivani Arcade, Bachupally, Medchal, Telangana-500090 ...R1

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M.V. Act

Please take notice that the above O.P. stands posted **to 13-09-2024** for your appearance, you are required to appear before Hon'ble Court **at 10:30 am.** on the above date either in person or through an advocate, failing which the matter will be decided exparte.

//BY ORDER OF THE COURT//
Gurram Prabhakar
Advocate
5-3-51/P, Plot No:4&5 Read No: 1 Gauthamnagar,Vanastalipuram Hyderabad Telangana.

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT;
AT: SECUNDERABAD
O.S.No.669 OF 2024

Between:
Smt.Jyothi Sindunoori & Another ...Plaintiffs
AND
The Mandal Revenue officer & All Concerned ...Defendants

To,
All Concerned
Sir/Madam,

Whereas the above named plaintiffs have filed O.S.No.669 of 2024 before Hon'ble XI Junior Civil Court praying to issue the legal heir certificate to them. The Hon'ble court ordered notice by way of paper publication concerning public at large whosoever concerned. It is hereby informed that anybody having objections with regard to above suit O.S.No.669 of 2024 their claim before the Hon'ble XI JUNIOR CIVIL JUDGE COURT **at 10:30 AM on 17-09-2024** for your appearance and reply if any, either in person or through an Advocate duly authorized failing which the case will be decided ex parte.

(BY ORDER OF THE COURT)
T.NATRAJ
Advocate
Plot No.5, Phase-I, Kamalapuri Colony, Hyderabad-500073.
(M): 8008884261

PUBLIC NOTICE

GENERAL PUBLIC is hereby informed that Mr. DAMNIC JULIAN FRANCIS S/o. Late Sri. Domnic Harry, R/o H.No.12-8-235/2/1, Mettugudda, Secunderabad, Hyderabad. That he is a absolute owner of below mentioned property by virtue of Sale Deed No. 1508/1997 dated 14.10.1997 the same was Purchased from K.Pochamma rep by her General Power Of Attorney Holder K.Ashoka. & Represented that he has lost original link document of the scheduled property i.e., registered GPA Deed No.925/1993 dated 27.07.1993. which was executed by K.Pochamma w/o Late K. Kondaiah in favour of Mr.K.Ashok. If any person/s, institution etc. have any objection, claim, title over the below mentioned schedule property, they are hereby called upon to approach the undersigned with all documentary proof within 10 days from the date of this publication. Otherwise transaction for the schedule property will proceed and Bank will further proceed with the process of the loan and any claims, objections thereafter will not be entertained and will be deemed void.

SCHEDULE OF PROPERTY

All that the House bearing Municipal No.12-8-235/1, admeasring 74 Sq.yards or 64 Sq mtrs, situated at New Mettuguda, Secunderabad, Hyderabad Telangana state & Bounded by:

NORTH : House of Siva Rama Krishna
SOUTH : Neighbours House
EAST : Road **WEST** : Grave Yard.

For **JAYA ASSOCIATES**
Advocate,
H.No.2-12-66, Padmashali Kalyanamandapam, II Floor, West Marredpally, Secunderabad -500 026.
Phone: 9293942778.

PUBLIC NOTICE

GENERAL PUBLIC are hereby informed that our client GUDIPATI JAGADISH s/o G.RADHA KRISHNA, R/o H.No.17-139, KamalaNagar, Road No.3, Near Ramalayam Temple, Dilsukhnagar, Saroor nagar, R.R.Dist, is the absolute Owner and possessors of the Flat No.201, 2nd floor in RIDDHI HEIGHTS,. Situated at Plot no.57, in Sy.no.189/1 (Pat) of Raja Rajeswari Nagar, situated at Bagh Hayath nagar, Hayath nagar morefully described in the schedule. The same was Purchase through registered sale deed No.477/2024 registered on dated 30.01.2024 at SRO Hayathnagar, from Merugu pandu Yadav & 2 others. That my Client has lost Original Link document of scheduled property i.e., Registered Sale Deed No. 1204/1984, 1205/1984 dated 04.02.1984 at SRO Hayathnagar. That my client has made all efforts to trace the said document but could not trace out, inspite of best efforts. If Any person/s, bank, institution etc. have any objection, claim, lease, easement, mortgage title etc, over the schedule property they are hereby called upon to approach the undersigned with all documentary proof within 15days from the date of this publication, Otherwise our client will complete the sale transaction & any claims, objections raised thereafter will not be entertained &will be deemed void.

SCHEDULE OF PROPERTY

Flat No. 201, 2nd floor in RIDDHI HEIGHTS, having a plinth area of 1618 Sq.fts (including common areas and balconies) along with a proportionate undivided share of land admeasuring 75 Sq.yards out of 300 Sq.yards and car parking area 200 sq.fts, in stilt floor in the residential complex constructed on plot no.57 in Survey No. 189/1(Part) of Raja Rajeswari Nagar, situated at Bagh Hayath Nagar village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy dist Telangana State and bounded by:

North:Corridor Lift & Stair case **South**:Open to Sky.
East : Open to Sky **West** : Open to Sky.

K.Uma Maheswara Rao, LLM Advocate,
H.No.1-7-100/1/8, Reddy enclave, Old Alwal, Secunderabad-10,
Mobile: 9394766138.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT,
AT: HYDERABAD
E.P.NO.173 OF 2023
IN
O.S NO 2471 OF 2007

Between:
G Sudhakar Reddy (Since Died per LRs 2 & 3) ...Decree Holders
AND
Kareemunissa Begum ...Judgment Debtor

TO:
Smt Kareemunissa Begum, W/o Late Mumtaz Baig Khan, Aged about 75yrs, Occ: Landlady, R/o Iftekhar Mansion, Musheerabad, Hyderabad (Through Registered GPA) Syed Shah Noor Ali, S/o Late Syed Shah Ali, Aged about 74 yrs, Occ: Business, R/o 273/E/SH, APHB Colony, Maula-Ali, Ranga Reddy District

The Decree Holders have filed E.P No 173 of 2023 on the file of the Hon'ble V Senior Civil Judge, City Civil Court at Hyderabad against you for execution and registration of Sale deed in respect of the EP schedule property i.e All that premises bearing No.1-1-69/2, admeasuring 700 sq yards, situated at Musheerabad, Hyderabad. The E.P is posted **on 19-09-2024** for your appearance and objections if any. You are therefore required to appear and state objections if any, in person or through a duly appointed advocate before the Hon'ble V Senior Civil Judge, City Civil Court, at Hyderabad **on 19-09-2024 at 10:30 AM**, failing which the Hon'ble Court shall proceed to execute the Sale Deed in respect of the E.P Schedule Property.

//ISSUED UNDER ORDER OF THE COURT//
Sd/-
AMIT GANU
Advocate
M/s Ganu & Co, Advocates, #201-202,3-5-874/A Vipanchi Estate, Hyderguda Hyderabad 500029

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT,
AT: HYDERABAD
E.P.NO.175 OF 2023
IN
O.S.NO.4129 OF 2004

Between:
M/s Auto Mechanical Corporation and others ...Decree Holder
AND
Sirtaj Baig Khan ...Judgment Debtor

TO:
Mr. Sirtaj Baig Khan S/o Nawab Galib Baig Khan Aged about 81 years, Occ- Business R/o 889/C Class, Bansilalpet, Secunderabad

The Decree Holders have filed E.P No 175 of 2023 on the file of the Hon'ble V Senior Civil Judge, City Civil Court at Hyderabad against you for execution and registration of Sale deed in respect of the EP schedule property i.e All that premises bearing No. 1-1-69/1, admeasuring 296.67 sq yards, situated near Charminar chowrasta, Musheerabad, Hyderabad. The E.P is posted **on 19-09-2024** for your appearance and objections if any. You are therefore required to appear and state objections if any, in person or through a duly appointed advocate before the Hon'ble V Senior Civil Judge, City Civil Court, at Hyderabad **on 19-09-2024 at 10:30 AM**, failing which the Hon'ble Court shall proceed to execute the Sale Deed in respect of the E.P Schedule Property.

//ISSUED UNDER ORDER OF THE COURT//
Sd/-
AMIT GANU
Advocate
M/s Ganu & Co, Advocates, #201-202,3-5-874/A Vipanchi Estate, Hyderguda Hyderabad 500029

BEFORE THE ARBITRATOR FOR CENTRAL CHENNAI CHIT FUND CASES COURT, INTEGRATED OFFICE COMPLEX FOR COMMERCIAL TAX AND REGISTRATION DEPARTMENT, GROUND FLOOR, VETERINARY HOSPITAL CAMPUS, ANNA SALAI, NANDANAM, CHENNAI-600 035.
ARC CN 24/2004

Sree Gokulam Chit & Finance Company (P) Ltd., No.49, Arcot Road, Kodambakkam, Chennai-24. ...Disputant

VERSUS

MN ENTERPRISES. & Others
1.M N Enterprises, Rep by its Proprietor, Gopala Krishna.B, P.No.6, GMR Gardens, Near Suran Nagar, Turkapally, Boluram Secunderabad 500010.
2.Kavya C.S, W/o.Gopala Krishna.B, P.No.6, GMR Gardens, Near Suran Nagar. Turkapally, Boluram, Secunderabad-500 010.
3.Kondala Rao.B, S/o.Achaiah.B, P.No.6, GMR Gardens, Near Suran Nagar, Turkapally, Boluram Secunderabad- 500 010. ...Opponents

Take Notice that the above Arbitration case filed by Disputant Company for the recovery of Rs. 9,19,445/- together with further interest and case is posted **on 11-09-2024.**

Therefore you are requested to appear before the learned Arbitrator for Chit Fund Cases, Central Chennai, Chennai-35 **on 11/09/2024 at 11:00 AM** in person, failing which the above case will be heard and decided Exparte.

P.KARTHIKA,
ADVOCATE

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT::
AT: RAJENDERNAGAR
O.S.No.181 OF 2020

BETWEEN:
G.L.Kedhar Nath ...Plaintiff
AND
B.Ravindranath & 2 others ...Defendants

DEFENDANTS No.2 & 3
D2.V.Murali Mohan S/o. V.Dasaratharama Naidua, Aged about 62yrs, Occ:Business, R/o. Kavali, Andhra Pradesh, Presently R/o.1-66, Pathuru, Dagadarthi, Nellore, Andhra Pradesh.
D3.Bollampally Ashok Kumar, S/o. B.Ramulu, Aged about 38yrs, Occ Software Employee, R/o.Flat No. 201, Vaishnavi Homes, Gumma konda Colony, Maisamma Temple Hyderabad, Rajendranagar, Ranga Reddy District, Telangana State.

COURT NOTICE

Please take notice that the plaintiffs have filed step petition in OS No.181 of 2020 to direct the defendants no. 2 & 3 to appear before Hon'ble II Addl. Junior Civil Judge, at Rajendernagar **on 19-09-2024, at 10.30 am.** The above case posted **on 19-09-2024,** for your appearance in person or through advocate **at 10.30 am** failing which the matter will be decided in your absence as per law.

(By Order of the Hon'ble Court)
Sd/- M/s. A.USHI REDDY,
Advocate
Office at: 16-2-147/64/7, Anand Nagar Colony, Malakpet, Hyderabad - 36.

IN THE COURT OF HON'BLE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT
AT: HYDERABAD
O.S.No 4034 OF 2024

BETWEEN: -
Chiravuri Surya Srinivas &Another ...PLAINTIFFS
AND
The Thasildar, Mandal Revenue Officer Ameerpet Mandal & Others ...DEFENDENTS

NOTICE

To,
1.The Thasildar, Mandal Revenue Officer Ameerpet Mandal, Hyderabad District, Telangana-500016
2.All Concerned

Please take notice that the Plaintiffs filed above Suit in O.S. No.4034/2024, against the Defendants, for declaring Plaintiffs as Legal heirs of Late.Chiravuri Veera Venkata Satyanarayana Rao, before this Hon'ble court and the said case is posted **on 23-09-2024** for any objections the concerned persons shall be directed to appear before this Hon'ble Court through any Counsel on the above said date **at 10.30. A.M.** failing which the case will be heard and determined as per the law

(BY THE ORDER OF HON'BLE COURT)
Sd/
M/s.V.Venkata Kumar, B. Bupesh Vardhan, B. Kumar, G. Eshwar, G. Sreenivasulu, Advocates
Office: B9, F1 & F2, MIG Qrts, S. R. Nagar, Hyderabad-38.
Ph:9391370321, 9347204395

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE R.R.DISTRICT
AT : HAYATH NAGAR
I.A.No.403 of 2024
IN
O.S.No.539 of 2024

Between:
Kema Sri Ramulu ..... Plaintiff
And
Shaik Shavali and another ...Defendants

TO,
Shaik Shavali S/o Hammad Husen Aged about 45 yrs, Occ: Business, R/o.Plot No.25/A, Phase-2, Bommalagudi, Vinayaka Nagar, Hayath Nagar, R.R.District

Take notice that the plaintiff herein have filed the above suit for Mandatory Injunction. The above I.A. is filed against the Defendant No.1 for Restraining the further construction of the house over the suit schedule property. And the I.A. is posted **on 09-09-2024** for Appearance. If any person or persons having any objection/interest in respect of the claims made by the plaintiff may appear before the said Hon'ble Court **at 10.30 a.m.** by person or through an Advocate, failing which the matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY

All that the Plot No.158 (North Part), admeasuring 137 Sq.Yards., or it's equivalent to 114.532 Sq. Mtrs., in Sy.No.97, Near Swathi Residency, situated at Bagh Hayath Nagar Village, Hayath Nagar Revenue Mandal, R.R.District., under ward No.4, Block No.9 of GHMC, Hayath Nagar Circle, and bounded by:

North : Neighbours Land
South : Plot No.158 (South Part)
East : 20' wide road
West : Plot No.159

// By order of the Hon'ble Court//
M.SATHYANARAYANA
M.JHYOTHI
Advocates
#H.No.11-14-312, 2 nd Floor, Opp. Bhagya Nagar Function Hall, Sai Tarun Enclave Road, L.B.Nagar, R.R.District-500 074
Ph.No. 9550200554

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శుక్రవారం | ఆగస్టు 30, 2024 | www.navatelangana.com



భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి కాప్రా డివిజన్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన డివిజన్ కన్వీనర్‌గా రేగళ్ల సతీష్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా ఉప్పల్ అసెంబ్లీ కో కన్వీనర్ చల్ల ప్రభాకర్ విచ్చేసి గణేష్ ఉత్సవ సమితి సభ్యులందరి సమక్షంలో నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవ సమితి సీనియర్ సభ్యులు మర్రి మోహన్ రెడ్డి, రాఘవ రెడ్డి, కమల్ పంత్, మల్లారెడ్డి, కొప్పుల కుమార్, అమిత్, పవన్, నాగరాజు గుప్తా, శ్రీకాంత్ గౌడ్, సోమనాథ్, శ్రీకాంత్, రాజు వంశరాజు, జ్ఞానేశ్వర్,సురేష్ నాయక్ ఉత్సవ సమితి సభ్యులు వెంకటరెడ్డి, జగ్గారెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

విద్యుత్ సమస్యలు లేకుండా కృషి



నవతెలంగాణ-ఘట్కేసర్

మున్సిపల్‌లోని ప్రతి కాలనీలో విద్యుత్ సమస్యలు లేకుండా తగిన కషి చేసినట్టు ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ ఎన్‌ఎఫ్‌సి నగర్ బీ 1 లో రూ.6 లక్షల ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నిధులతో 100 కె.వి ట్రాన్స్‌ఫార్మర్ ను ప్రారంభించారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ బీ1లో ఉన్న నివాసితులకు కరెంటు సమస్యలు ఉండడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక కౌన్సిలర్ చందుపట్ల వెంకట రెడ్డి కోరడంతో ఏఈ ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ సాబేద్ అలీ,స్థానిక వార్డు కౌన్సిలర్ చందుపట్ల వెంకటరెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ సతీష్, కౌన్సిలర్ ఆంజనేయులు స్థానికులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఆర్ స్కూల్‌లో మాతభాష పై అవగాహన..



నవతెలంగాణ-హైదరాబాద్ డెస్క్

మాతభాషా దినోత్సవం సందర్భంగా గురువారం మూడు చింతలపల్లి మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ స్కూల్‌లో డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కో డైరెక్టర్ మణి కాంత్ ఆధ్వర్యంలో మాతభాష పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, వ్యక్తిత్వ వికాసం, తెలుగు పద్యాలు, పాటలు పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అలరిం చారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రాధిక , టీచర్లు ఉపేందర్ , భవాని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ డిమాండ్ల సాధనకు అఖిల పక్ష సమావేశం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

పంచాయితీ రాజ్, మున్సిపాల్ ఎన్నికల్లో, బీసీ రిజర్వేషన్లు 20 నుంచి 42 శాతానికి పెంచాలని.. అలాగే ఇతర బీసీ డిమాండ్ల సాధన కొరకు, అఖిలపక్ష సమావేశం, లాల్ కృష్ణ ఆధ్వర్యంలో.. సెంట్రల్ కోర్టు హోటల్ నిర్వహించారు. హైదరాబాద్, గురువారం నిర్వహించిన కార్యక్రమానికి, జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, మాజీ మంత్రి వి.హనుమంతరావు, మధుసూదనాచారి ఎమ్మెల్సీలు తీన్మార్ మల్లన్న, రమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ.. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల గడిచిపోయినప్పటికి, బీసీలకు గత ప్రభుత్వంలో గానీ, ప్రస్తుత ప్రభుత్వంలో గానీ, బీసీలకు న్యాయం జరగట్లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్, మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 20 నుంచి 42 శాతంకు పెంచకుండా ఎలక్షన్లకు వెళ్తే ఎలక్షన్లను జరగకుండా అడ్డుకుంటామని, రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుజ్జ కృష్ణ, గుజ్జ సత్యం, కూకట్‌పల్లి వాస్తవ్యులైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, పృధ్వి, రమాదేవి, భద్ర, ఉదయ్, కోటేశ్వరి తదితరులు సమావేశంలో పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

ఏఎస్ రావు నగర్ కన్వీనర్‌గా పర్కిబండ సందీప్



నవతెలంగాణ-కాప్రా

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి డాక్టర్ ఏఎస్ రావు నగర్ కాప్రా సర్కిల్ కన్వీనర్‌గా పర్కిబండ సందీప్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి కో కన్వీనర్ చల్లా ప్రభాకర్ సమక్షంలో ఆధ్వర్యంలో పెద్దలు బి రాఘవ రెడ్డి, మర్రి మోహన్ రెడ్డి, అంజి రెడ్డి, మల్క రమాదేవి, పుల్లారెడ్డి , ఎ సీతారాం రెడ్డి, కె రమేష్ యాదవ్, మాజీ కన్వీనర్ కిషోర్ రాంసాగర్ పర్కిబండ సందీప్‌కు లేఖ అందజేశారు. అనంతరం పర్కిబండ సందీప్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధుల సమన్వయంతో ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేస్తానని అన్నారు. వినాయక నిమజ్జన సందర్భంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాప్రా సర్కిల్ గణేష్ ఉత్సవ సమితితో కలసి పలు చర్యలు చేపడుతామని అన్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కాప్రా సర్కిల్ కో కన్వీనర్‌గా అవకాశం కల్పించిన భాగ్యనగర్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలు స్వయం శక్తితో రాణించాలి

- మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి
- ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం



నవతెలంగాణ - జవహర్ నగర్

మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా పైకి ఎదగాలని, వ్యాపార రంగంలో రాణించాలని జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని చెన్నాపురంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల కోసం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి కావలసిన ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, మహిళా సంఘాల సభ్యులందరూ ఈ సదావకాశాన్ని వినియోగించుకొని ఆర్థికంగా బలపడాలని సూచించారు. పథకాన్ని ప్రవేశపెట్టిన తక్కువ కాలంలోనే ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందన్నారు. క్యాంటీన్లలో వంట అమ్మ చేతి వంటలా ఉండాలని, నాణ్యమైన వంటలను ప్రజలకు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

బిజినెస్

రిలయన్స్ వాటాదారులకు 1:1 బోనస్ షేర్లు



ముంబయి : రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) తన వాటాదారులకు బంఫర్ ఆఫర్‌ను ప్రకటించింది. షేర్‌హోల్డర్లకు 1:1 నిష్పత్తిలో బోనస్ వాటాలు ఇవ్వాలని యోచించామని రిల్ వార్షిక సాధారణ సమావేశంలో ఛైర్మన్ ముకేష్ అంబానీ వెల్లడించారు. దీనికి సెప్టెంబర్ 5న జరిగే బోర్డు సమావేశంలో ఆమోదం లభించాల్సి ఉందన్నారు. కంపెనీలో జారీ చేసే అదనపు వాటాలను ఇప్పటికే ఉన్న షేర్ హోల్డర్లకు ఉచితంగా ఇవ్వడాన్ని బోనస్ షేర్లు అంటారు. ఇప్పటికే వాటాదారుల వద్ద ఉన్న షేర్ల ఆధారంగా దీనిని కేటాయిస్తారు.

ఏఐ క్లౌడ్ వెల్కమ్ ఆఫర్

రిల్ ఏజీఎంలో జియో ఏఐ క్లౌడ్ వెల్కమ్ ఆఫర్‌ను ముఖేష్ అంబానీ ప్రకటించారు. ఈ ఆఫర్ ద్వారా జియో యూజర్లకు 100జీబీ ఫ్రీ క్లౌడ్ స్టోరేజ్ ఇవ్వనున్నారు. 47వ వార్షిక జనరల్ మీటింగ్‌లో అంబానీ మాట్లాడుతూ ఈ ఏడాది దీపావళి నుంచి ఈ ఆఫర్ అమలులోకి రానుందన్నారు. క్లౌడ్ డేటా స్టోరేజ్‌తో పాటు ఏఐ సర్వీసులు ప్రతి ఒక్కరికి ఇండియాలో అందుబాటులో ఉంటాయి. క్లౌడ్ స్టోరేజ్ ద్వారా యూజర్ల తమ ఫోటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు, డిజిటల్ కాంటెంట్, డేటాను సురక్షితంగా భద్రపరుచుకునే అవకాశం ఉంటుందన్నారు.

రియాల్టీ రంగంలోకి ఎంఎస్ఎన్ గ్రూపు

- ఐదేళ్లలో 2 కోట్ల చదరపు అడుగుల్లో నిర్మాణాలు
- నియోపోలీస్ సమీపంలో తొలి ప్రాజెక్టు : సిఎండి ఎంఎస్ఎన్ రెడ్డి వెల్లడి



నవ తెలంగాణ - హైదరాబాద్

ప్రముఖ ఫార్మా ఉత్పత్తుల ఎంఎస్ఎన్ గ్రూపు కొత్తగా రియల్ ఎస్టేట్ రంగంలోకి ప్రవేశించింది. గురువారం హైదరాబాద్‌లో ఆ సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) ఎంఎస్ఎన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఈ రంగంలో ఉన్న విస్తృతావకాశాలను అందిపుచ్చుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. ఎంఎస్ఎన్ రియాల్టీ బ్రాండ్‌పై ఎంఎస్ఎన్ అర్బన్ వెంచర్స్ దీన్ని నిర్వహించనుందన్నారు. వచ్చే ఐదేళ్లలో హైదరాబాద్‌లోని ప్రధాన ప్రదేశాల్లో 2 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో వాణిజ్య, నివాస నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తొలి దశలో భాగంగా నియోపోలీస్ సమీపంలో 15 ఎకరాల్లో నిర్మాణాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇక్కడ 2500-7500 వరకు చ.అ విస్తీర్ణంలో ఫ్లాట్లను అందుబాటులోకి తేనున్నామన్నారు. వచ్చే నాలుగేళ్లలో తొలి ప్రాజెక్టు పూర్తి కానుందన్నారు. ప్రస్తుతం తమ వద్ద నియోపోలిస్, మంచిరేవుల, తెల్లాపూర్, పటాన్‌చెరు, ఇస్నాపూర్ ప్రాంతాల్లో 40 ఎకరాలు అభివృద్ధికి అందుబాటులో ఉందన్నారు. రాబోయే ప్రాజెక్టులలో ప్రీమియం అపార్ట్‌మెంట్‌లు, వాణిజ్య స్థలాలు ఉన్నాయన్నారు. ఇవి ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా, ఆధునిక పట్టణ జీవన అవసరాలను తీర్చడానికి రూపొందించబడ్డాయన్నారు. 2024 మార్చి ముగింపు నాటికి ఎంఎస్ఎన్ గ్రూపు బిలియన్ డాలర్ల కంపెనీగా మారిందన్నారు. ఈ సమావేశంలో ఎంఎస్ఎన్ అర్బన్ వెంచర్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ విడిఎల్ఎన్ శర్మ పాల్గొన్నారు.

విద్యుత్ ఆదా సాంకేతికతపై దృష్టి పెట్టాలి

హైదరాబాద్ : విద్యుత్ వినియోగాన్ని తగ్గించగల సాంకేతికతపై కంపెనీలు దృష్టి పెట్టాలని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.



హైటెక్స్‌లో మూడు రోజుల పాటు ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ ఎక్స్‌పోను గురువారం మంత్రి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. విద్యుత్ ఆదాతో సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. భారత్‌లో వైర్, కేబుల్ పరిశ్రమ 1093 బిలియన్ డాలర్లుగా ఉండటం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ పరిశ్రమ ప్రతీ ఏడాది 14.5 శాతం వృద్ధిని నమోదు చేస్తోందన్నారు. వైరింగ్, కేబుల్ లేకుండా నిర్మాణాలు చేపట్టలేమన్నారు. విద్యుత్తును తగ్గించడానికి కేబుల్స్ ఉంటే ప్రభుత్వం అటువంటి పరిశ్రమను ప్రోత్సహిస్తుందన్నారు.

99.23శాతం క్లెయిం సెటిల్ చేసిన ఎడెల్వీస్ లైఫ్

నవతెలంగాణ-హైదరాబాద్ : కస్టమర్ సెంట్రిసిటీపై తన దృష్టి సారించిన ఎడెల్వీస్ లైఫ్ ఇన్సూరెన్స్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తిని 99.23శాతంగా ప్రకటించింది. ఇది కంపెనీ 13 ఏళ్ల చరిత్రల్ మొదటిసారిగా ఈ స్థాయిలో క్లెయిమ్ సెటిల్మెంట్లు చేసింది. ఈసందర్భంగా ఎడెల్వీస్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ సుమిత్ రాయ్ మాట్లా డుతూ... క్లెయిమ్ సెటిల్మెంట్ రేషియో అనేది కస్టమర్ సెంట్రిసిటీకి ముఖ్యమై మార్కర్, ఇది వాస్తవాలతో కూడిన అత్యుత్తమ క్షణం అన్నారు. మీ ప్రియమైన వారికి అవసరమైన సమయంలో, వారితో కంపెనీ నిలబడుతుందా లేదా అనే దాని ఇది సూచిస్తుందన్నారు. ఈ మైలురాయి గురించి తాము చాలా గర్విస్తునా మన్నారు. తాము 100శాతం వినియోగదారునికి పెద్ద పీట వేస్తున్నామనేందుక ఇది రుజువని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో (ఎఫ్ వై24)లో తాము దాడ పు రూ.143 కోట్లను సోర్సింగ్ అండ్ క్లెయిమ్ల దశల్లో మోసాల నివారణ ద్వారా ఆదా చేశామన్నారు. తమ పాలసీదారులకు ఉత్తమమైన వినియోగదారుని అను వాన్ని అందించడంలో ఇవి అవసరమైన చర్యలు అని తాము విశ్వసిస్తున్నా మనా రు. మార్కెట్లో ఉత్తమ పరిష్కారాలను అందించడం లేదా అమ్మకం తర్వా సేవలను తమ పాలసీదారులకు అందిస్తున్నామని రాయ్ వివరించారు.

ఆర్థిక సలహా ల్యాండ్ స్కేప్లోకి బ్యాంకర్స్ క్లబ్

నవతెలంగాణ-హైదరాబాద్ : అనుభవజ్ఞులైన బ్యాంకర్లతో వినూత్నమైన ఫిన్టెక్ స్టార్ట్-అప్ బ్యాంకర క్లబ్ను టెక్-ఎనేబుల్డ్ అగ్రిగేటర్ ప్లాట్ఫారమ్ ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చి ఆర్థిక సలహాలను పునర్నిర్వ చించేందుకు సిద్ధమైంది. ఇది చిన్న వ్యాపారాలు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్లను రి టైర్డ్ బ్యాంకర్లతో అనుసంధానం చేయడం ద్వారా విస్తృత శ్రేణి వ్యూహాత్మక కార్పొ రేట్ ఆర్థిక సలహా సేవలు, పరిష్కారాలను మరింత సరళం చేస్తుంది. ఈసందర్భ ంగా ప్రముఖ ఆర్థికవేత్త అండ్ పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ ఛైర్మన్ డాక్టర్ చరణ్ సిం గ్ మాట్లాడుతూ... రిటైర్డ్ బ్యాంకర్లను తిరిగి నియమించడం, వారి రిటైర్మెంట్ వయ స్సు 60ఏళ్లు దాటినా వారి బ్యాంకింగ్ అండ్ ఆర్థిక నైపుణ్యం సంపదను పరిరక్షిం చడం పరపతి పొందడం చాలా కీలకమన్నారు. బ్యాంకర్స్ క్లబ్ సంక్లిష్టమైన ఆర్థిక స వాళ్లను నావిగేట్ చేయడంలో వ్యాపారాలకు మద్దతు ఇచ్చే దిశగా ప్రస్తుతం వృథా గా ఉన్న ఈ అమూల్యమైన మానవ మూలధనాన్ని రూపొం దించడం ద్వారా, ఇది మన ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, స్థిరత్వానికి దోహదపడు తూ అభి వృద్ధి చెం దుతున్న వ్యాపారాలకు కావలసిన అవసరాలను తీరుస్తుందన్నారు. బ్యాంకర్స్ క్లబ్ వ్యవస్థా పకుడు అండ్ సీఈఓ డాక్టర్ త్ చోప్రా మాట్లాడు తూ... తమ ప్లాట్ ఫారమ్ కార్పొరే ట్లు రుణాలను ఎలా పొందాలో మార్చడమే కాకుండా ప్రక్రి యలో అస మాన మైన పారదర్శకతను, సామర్థ్యాన్ని కూడా నింపుతుందన్నారు.

ప్రాణాలతో చెలగాటం

- మానసిక వ్యాధులకు అనుమతి లేని ఔషధాల విక్రయం
- రెండు లేదా అంతకంటే ఎక్కువ మందులు కలిపి ఉత్పత్తి
- ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం



ఔషధ తయారీ కంపెనీలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. మానసిక రుగ్మతల చికిత్స కోసం ఎలాంటి అనుమతులు పొందకుండా రెండు లేదా అంతకంటే ఎక్కువ మందులను కలిపి ఒకే మోతాదులో ఉత్పత్తి చేస్తున్నాయి. కేంద్ర నియంత్రణ సంస్థ ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ మార్కెట్‌లో వాటి ప్రవాహాన్ని అడ్డుకోలేకపోతోంది. ఈ మందుల వాడకంతో మనోవ్యాధి తగ్గడం మాట అటుంచి శరీరంలోని పలు అవయవాలపై ప్రభావం పడుతోంది. ఇతర వ్యాధులు ప్రబలి రోగుల ప్రాణాలకు ముప్పు కలుగుతోంది.

న్యూఢిల్లీ : మన దేశంలో మానసిక ఆరోగ్య సమస్యల చికిత్స కోసం రెండు లేదా అంతకంటే ఎక్కువ మందులను స్థిర నిష్పత్తిలో కలిపి ఒకే మోతాదు రూపంలో (ఎఫ్‌డీసీలు) వినియోగించడం పెరిగిపోతోంది. అయితే వీటిలో 60 శాతం ఎఫ్‌డీసీల వాడకానికి కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (సీడీఎస్‌సీఓ) అనుమతి లేదు. అంతేకాదు... వీటితో చికిత్సకు సంబంధించి పెద్దగా ప్రయోజనాలు చేకూరవు. దేశంలో ఉత్పత్తి అవుతున్న ఎఫ్‌డీసీల వాడకంపై సీడీఎస్‌సీఓ ఉక్కుపాదం మోపుతున్న నేపథ్యంలో బ్రిటన్, ఖతార్, భారత్, దేశాలకు చెందిన పరిశోధకులు విశ్లేషణ జరిపారు. ఆ అధ్యయనాన్ని ఈ నెలలో 'జర్నల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ పాలసీ అండ్ ప్రాక్టీస్'లో ప్రచురించారు.

దుష్పరిణామాలు ఎక్కువే

'ఎలాంటి మార్గదర్శకాలు పాటించకపోయినా భారత్‌లో మనోవ్యాధుల చికిత్సకు వాడే ఎఫ్‌డీసీ ఔషధాలను పెద్ద ఎత్తున మార్కెట్ చేస్తున్నారు. వీటివల్ల పెద్దగా ప్రయోజనం కూడా ఉండదు. పైగా అవి హాని కలిగించే ప్రమాదం కూడా ఉంది. ఇతర మార్కెట్లలో వీటి వినియోగం పరిమితంగానే ఉంటుంది' అని అధ్యయనం తెలిపింది. మనోవ్యాధుల చికిత్సకు అనుమతి లేని ఎఫ్‌డీసీ మందుల వాడకం ఎక్కువగా ఉంటోందని, వీటి విక్రయం ద్వారా ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారని, ఆ మందులు సమర్థవంతంగా పనిచేస్తాయా లేదా అవి సురక్షితమైనవేనా అనేది ఎవరూ చూడడం లేదని పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఎఫ్‌డీసీల సమస్య అందరికీ తెలిసిందేనని, వాటిని అడ్డుకునేందుకు నియంత్రణ సంస్థ ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అవి మార్కెట్‌లో పెద్ద ఎత్తున కన్పిస్తూనే ఉన్నాయని ఆరోగ్య ఆర్థికవేత్త, అధ్యయన సహ-రచయిత అష్నా మెహతా చెప్పారు. ఈ నేపథ్యంలో నియంత్రణ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు.

మానసిక వ్యాధుల చికిత్స కోసం వాడే ఎఫ్‌డీసీల కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. కొందరికి కాలేయం దెబ్బతింటోందని పరిశోధకులు హెచ్చరించారు. మత్తుమందులకు అలవాటు పడిన వారు వాటిని మితిమీరి వాడుతున్నారు. కొన్ని నిషేధిత మందుల వినియోగం కారణంగా గుండెకు సంబంధించిన రుగ్మతలు తలెత్తుతున్నాయి.

రెండు నుండి నాలుగు మందులు కలిపి...

అధ్యయనంలో భాగంగా ఎఫ్‌డీసీ అమ్మకాల సమాచారాన్ని పరిశోధకులు విశ్లేషించారు. మానసిక వ్యాధుల చికిత్స కోసం దేశంలో విక్రయించే ఔషధాల సమాచారాన్ని ఫార్మాట్రాక్ అనే డాటాబేస్ అందజేసింది. ఫార్మాట్రాక్ జాబితాలో 35 ఎఫ్‌డీసీలు ఉన్నాయి. వీటిలో ఓ ఎఫ్‌డీసీలో అయితే నాలుగు మందులు కలిసి ఉన్నాయి. మూడు ఎఫ్‌డీసీలలో మూడేసి మందులు, 26 ఎఫ్‌డీసీలలో రెండేసి మందులు స్థిర మోతాదులో కలిసి ఉన్నాయి. 30 ఎఫ్‌డీసీలపై మాత్రం ఔషధం పేరు, దాని సమాచారం ఉంది. వీటిలో ఆరింటికి మాత్రమే దేశంలో వినియోగానికి అనుమతి ఉంది. అమెరికాలో రెండింటికి, యూరోపియన్ యూనియన్‌లో ఒక దానికి అనుమతి ఉండగా బ్రిటన్‌లో ఒక్క దానికీ అనుమతి లేదు. దేశంలో మానసిక వ్యాధుల చికిత్స కోసం ఉపయోగించే మందుల్లో ఎఫ్‌డీసీల వినియోగం 2008-2020 మధ్యకాలంలో బాగా పెరిగింది. ఇదే కాలంలో ఎఫ్‌డీసీల విక్రయం 18.4 శాతం నుండి 20.1 శాతానికి చేరింది. చికిత్సలో భాగంగా ఒత్తిడిని నివారించే మందులు, బెంజోడియాజిపైన్ మందులు, మత్తుమందుల ఎఫ్‌డీసీల వాడకం పెరిగింది.

ఫలితమివ్వని ప్రభుత్వ చర్యలు

ఎఫ్‌డీసీల నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం గతంలోనే చర్యలు చేపట్టింది. 294 ఎఫ్‌డీసీల ఉత్పత్తి లైసెన్సులు రద్దు చేయాలని 2007లో రాష్ట్ర నియంత్రణ సంస్థలకు సూచించింది. ఎఫ్‌డీసీలను తయారు చేసే కంపెనీలు వాటి సమర్థత, భద్రతకు సంబంధించి రుజువులు చూపేలా చర్యలు తీసుకోవాలని 2013లో కోరింది. అయినప్పటికీ మార్కెట్‌లో అనుమతి లేని ఎఫ్‌డీసీల ప్రవాహం ఆగడం లేదు.

యాంటీబయటిక్స్ కూడా...

గత సంవత్సరం కూడా పరిశోధకుల బృందం యాంటీబయటిక్స్ వినియోగంపై విశ్లేషణ జరిపింది. దేశంలో వినియోగిస్తున్న సుమారు 70 శాతం యాంటీబయటిక్ ఎఫ్‌డీసీ మందులను అనుమతి లేకుండానే విక్రయించడమో లేదా నిషేధిత మందులను అమ్మడమో జరుగుతోందని వారు తేల్చారు.

ఒకే క్యాప్సుల్‌లో అనేక మందులు

మానసిక ఆరోగ్య రుగ్మతల చికిత్స కోసం వాడే మందుల్లో ఎఫ్‌డీసీ ఔషధాల వినియోగం మన దేశంలో బాగా పెరుగుతోంది. 2020లో దేశంలో మనోవ్యాధుల చికిత్స కోసం వాడిన ఔషధాలలో 60.3 శాతం మందులు ఎఫ్‌డీసీలే. 2008లో ఇది 69.3 శాతంగా ఉంది. అప్పటి కంటే 2020లో ఎఫ్‌డీసీల వినియోగం తగ్గినప్పటికీ ఇప్పటికీ అధికంగానే ఉన్నదని పరిశోధకులు తెలిపారు. రెండు లేదా అంతకంటే ఎక్కువ మందులను కలిపి, ఒకే క్యాప్సుల్ రూపంలో విక్రయిస్తారు. వీటినే ఎఫ్‌డీసీలు అంటారు. అయితే దేశంలో అందుబాటులో ఉన్న అనేక ఎఫ్‌డీసీలకు కేంద్ర నియంత్రణ సంస్థ సీడీఎస్‌సీఓ అనుమతి లేదు. సామర్థత, భద్రతకు సంబంధించి ఎలాంటి రుజువులు చూపకపోయినా పట్టించుకోకుండా వాటి ఉత్పత్తికి రాష్ట్రాలు అనుమతిస్తున్నాయి.

ప్రీ ప్రైమరీ స్కూల్స్ నిర్వహించేలా ఏర్పాట్లు చేయండి

- అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తాం
- కోడిగుడ్డును రెండు ముక్కలు చేసి పిల్లలకివ్వాలి
- టేక్ హెూమ్ రేషన్ విషయంలో మరింత జాగ్రత్త అవసరం
- విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు : జిల్లా అధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పూర్వ ప్రాథమిక పాఠాలను బోధించేలా అంగన్‌వాడీ కేంద్రాలను సమాయత్తం చేయాలని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) అధికారులను ఆదేశించారు. దేశానికి తెలంగాణ అంగన్‌వాడీ కేంద్రాలు ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆ దిశలో టీచర్లకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. అంగన్‌వాడీ సెంటర్లలో సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీఎం, మంత్రులు అంగన్‌వాడీ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు చేస్తారని హెచ్చరించారు. పిల్లలకు ఇచ్చే కోడిగుడ్లను రెండు ముక్కలు చేసి ఇవ్వాలని సూచించారు. మహి ళా శిశు సంక్షేమ శాఖపై గురువారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి జిల్లా అధికారులతో సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మెరుగైన సేవలు అందించడంపై దిశానిర్దేశం చేశారు. అంగన్‌వాడీ టీచర్లకు ఇస్తు న్నట్టుగానే ప్రతినెలా ఆయాలకు కూడా ఇవ్వాలనీ, దీంతో అంగన్‌వా డీ కేంద్రాల్లో తలెత్తే సమస్యలను వీలైనంత మేరకు పరిష్కరించవచ్చు నని సూచించారు. గత ప్రభుత్వం సెంటర్లలో గుడ్లను, ఆహారపదార్థాల ను, ఇతర వస్తువులను భద్రపరుచు కునే వ్యవస్థను చేయలేకపో యింద ని విమర్శించారు. త్వరలో ఆహార పదార్థాలను నిల్వ చేసుకునే పాత్రల ను, కోడిగుడ్లను భద్రపరిచే రాక్‌లను అందచేస్తామన్నారు. టేక్ హెూమ్ రేషన్‌లో భాగంగా ఇస్తున్న వస్తువుల నాణ్యతను లబ్దిదారుల నుంచి లిఖిత పూర్వకంగా ధ్రువీకరించుకోవా లని సూచించారు. పై అధికారులు అంగ న్వాడీ కేంద్రాలను విరివిగా సంద ర్శించాలని ఆదేశించారు. అంగన్‌వా డీ కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవా లన్నారు విధుల్లో అలసత్వం వహిస్తే మొదటి సారి హెచ్చరిస్తామనీ, రెండోసారీ తప్పు చేస్తే తప్పిస్తామని హెచ్చరించారు. సీఎం, మంత్రులు సైతం అంగన్వాడీ కేంద్రాలను సందర్శిస్తారని స్పష్టం చేశారు. వచ్చే నెల నాలుగో తేదీ నుంచి జిల్లాల్లో పర్యటించి శాఖ పరంగా అమలవుతున్న పథకాల అమలు తీరు, పనుల పురోగతిని సమీక్షిస్తానన్నారు. సమీక్షలో మంత్రితోపాటు మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కాంతి వెస్లీ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంలో పాల్గొంటాం : టీజీజేఎల్ఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చేనెల ఒకటిన పెన్షన్ విద్రోహ దినంలో పాల్గొంటామని టీజీజేఎల్ఏ-475 ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా కేంద్రాల్లో నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటామని తెలిపారు. తెలంగాణ ఉద్యోగ జేఏసీలో భాగస్వామ్యం అవుతామని పేర్కొన్నారు. సీపీఎస్, యూపీఎస్‌ను రద్దు చేయాలనీ, ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ఉద్యోగ జేఏసీలో భాగస్వామ్యమవుతాం : టీఎస్‌పాలా

సెప్టెంబర్ ఒకటిన పెన్షన్ విద్రోహ దినంలో భాగంగా జిల్లా కేంద్రాల్లో నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటామని టీఎస్‌పాలా-200 అధ్యక్షులు ఉదయకుమార్, ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్ తెలిపారు.

జాతీయ ఫైనలు ముగించిన మోనిన్ కప్ 2024

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ సిరప్ బ్రాండ్ అండ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న హాస్పిటాలిటీ నిపుణులకు విశ్వసనీయ భాగస్వామి అయిన మోనిన్ ఇటీవల హైదరాబాద్లో మోనిన్ కప్ 2024 జాతీయ స్థాయి ఫైనలన్ను ముగించింది. మోనిన్ ఉత్పత్తులను ఉపయోగించి అసలైన సెర్వ్ ను సృష్టించడం ద్వారా మిక్సాలజిస్టుగా తమ ప్రతిభను ప్రదర్శించటానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న 18-27 సంవత్సరాల వయస్సు గల కొత్త, యువ బార్టెండర్లను ఈ పోటీ ప్రోత్సహించింది. 2024 మోనిన్ కప్ థీమ్ తక్కువ లో ఎక్కువ, ఇది ప్రస్తుత తక్కువ ఆల్కహాల్ వినియోగ టెండ్ నుండి ప్రేరణ పొందేందుకు ఔత్సాహిక బార్టెండర్ల కోసం సంక్షిప్త సమాచారంగా వెల్లడించబడింది. ఈసందర్భంగా మోనిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జర్మైన్ అరౌద్ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ... దేశవ్యాప్తంగా వర్ధమాన బార్టెండర్లకు ప్రపంచ వేదికపై తమ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించేందుకు మోనిన్ కప్ పోటీలు అసాధారణమైన వేదికగా ఉపయోగపడుతున్నాయన్నారు. వారు అభివృద్ధి చెందడానికి, కొత్త నైపుణ్యాలను సంపాదించడానికి వృత్తిపరమైన వేదికను అందించడమే తమ లక్ష్యమన్నారు. వారి మాతృభూమికి ప్రాతినిధ్యం వహించే అవకాశం పొందడం నిజంగా ఒక ముఖ్యమైన విజయమన్నారు. మోనిన్ కప్ వంటి ఈవెంట్ల ద్వారా, మోనిన్ ఇండియా బార్టెండింగ్ కమ్యూనిటీకి దృఢమైన మద్దతును అందిస్తుందన్నారు.

టీలో కల్తీని గుర్తించటం ఎలా

నవతెలంగాణ-హైదరాబాద్ : మనం తీసుకునే టీ యొక్క స్వచ్ఛత మరియు ప్రామాణికతను తరచుగా విస్మరిస్తుంటాము. ప్యాకెజీలలో కాకుండా విడిగా విక్రయిస్తున్న టీ పొడి లో కల్తీ సమస్య ఒక ముఖ్యమైన ఆందోళనగా ఉద్భవించింది, ఎక్కువ మందికి ప్రీతి పాత్రమైన ఈ పానీయపు నాణ్యతను దెబ్బతీసే ప్రమాదం ఉంది. కల్తీతో సంబంధం ఉన్న నష్టాలను అర్థం చేసుకోవడం మరియు ప్యాకెట్ లలో కాకుండా విడిగా విక్రయించినప్పటికీ అసలైన టీని ఎలా గుర్తించాలో తెలుసుకోవడం అనేది ప్రామాణికమైన మరియు సురక్షితమైన టీ అనుభవాన్ని నిర్ధారించడానికి కీలకమైనది.

సరళమైనప్పటికీ , సమర్థవంతమైన పరీక్ష విడిగా విక్రయించే టీ యొక్క ప్రామాణికతను బహిర్గతం చేయడంలో సహాయపడుతుంది. స్పష్టమైన గ్లాసు నీటిలో కొద్ది మొత్తంలో టీ వేయండి. అసలైన టీ ఆకులు క్రమంగా విచ్చుకోవడం తో పాటుగా విస్తరిస్తాయి, అవి నీటిలో నానుతున్న కొద్దీ వాటి సహజ రంగును నెమ్మదిగా విడుదల చేస్తాయి. టీ ఆకులు మారకుండా ఉంటే లేదా నీరు త్వరగా అసహజ రంగులోకి మారితే, ఇది కృత్రిమ రంగులు లేదా ఇతర ఎడిటివ్స్ జోడింపుకు సంకేతం కావచ్చు. సరైన ఇన్ఫ్యూజన్, స్వచ్ఛమైన నీటిలో నెమ్మదిగా విస్తరిస్తున్న టీ ఆకులను చూడటంతో పాటుగా అవి నీటిలో కరుగుతున్న కొద్దీ నీటి రంగు కూడా మారుతుంది.

ఎడైక్ ప్లాట్ఫారమ్ను ప్రకటించిన హెచ్డీఎఫ్సీ

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ముంబయిలో జరిగిన గ్లోబల్ ఫిన్టెక్ ఫెస్ట్ 2024లో తన ఎడ్క్ ప్లాట్ఫారమ్ను ప్రారంభించామని వెల్లడించింది. ఇది విదేశాల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు చెల్లింపు గేట్వేగా ఉపయోగపడుతుంది. ఇప్పటికే ఉన్న ఆఫ్లైన్ మోడ్లో నిధులను విదేశీ బదిలీల నుంచి విదేశీ విద్య చెల్లింపులకు సంబంధించిన చెల్లింపులను డిజిటలైజ్ చేయడంలో ఇది సహాయపడుతుంది. ఈ సందర్భంగా హెచ్డీఎఫ్సీ బ్యాంక్ బిజినెస్ హెడ్ అండ్ ఇవిపి - రిటైల్ ట్రేడ్ అండ్ ఫారెక్స్ జతీందర్ గుప్త మాట్లాడుతూ... విదేశాల్లో తమ విద్యా కలలను కొనసాగించాలని కోరుకునే విద్యార్థుల కోసం చెల్లింపుల పరిష్కారం - తమ కొత్త ఎడ్క్ ప్లాట్ఫారమ్ను ప్రారంభిస్తున్నందుకు తాము సంతోషిస్తున్నామన్నారు. ఇది ప్రయాణాన్ని త్వరగా, సాఫీగా చేసేందుకు సహాయపడుతుందన్నారు. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ అందించిన ఆఫర్ కస్టమర్ సెంట్రిసిటీపై తమ దృష్టిలో భాగం, మారుతున్న వినియోగదారుల అంచనాలతో పాటు అభివృద్ధి చెందాలనే తమ నిబద్ధతకు అద్దం పడుతుందని వివరించారు.

రంగనాథ్ రాజకీయ నేతలా మాట్లాడుతున్నారు

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే మీరేలా జవాబిస్తారు?

- క్షమాపణ చెప్పాలి... లేకుంటే ప్రివిలేజ్ మెషన్ నోటీస్ ఇస్తా
- దమ్ముంటే పాతబస్తీలో కూల్చివేతలు మొదలు పెట్టండి
- బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సవాల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తాను బీజేపీ నేతగా ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపితే హైడ్రా కమిషనర్ రంగనాథ్ తనకు కౌంటర్ ఇస్తున్నట్టుగా మాట్లాడుతున్నారని ఆ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వరరెడ్డి విమర్శించారు. హైడ్రాపై తాను రాజకీయ ఉద్దేశంతో మాట్లాడుతున్నట్టు వ్యాఖ్యలు చేయడం సరైందికాదన్నారు. రాజకీయ నాయకుడిగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కమిషనర్ ఎలా సమాధానం చెబుతారని ప్రశ్నించారు. వెంటనే రంగనాథ్ తనకు క్షమాపణ చెప్పాలనీ, లేదంటే ప్రివిలేజ్ మెషన్ నోటీస్ ఇస్తానని హెచ్చరించారు. రంగనాథ్ పోలీసు అధికారా లేక రాజకీయ నాయకుడా? అని ప్రశ్నించారు. తనను విమర్శించాలనుకుంటే ఖాకీ డ్రెస్ విప్పేసి ఖద్దరు బట్టలు వేసుకోవాలని సూచించారు. ఆ డ్రసులో ఉండి తనపై కామెంట్ చేయడం సరికాదని తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ మీడియాపాయింట్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. హైడ్రా కమిషనర్‌కు హైసెక్యూరిటీ అంటూ హంగామా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. టెర్రరిస్టులు, నక్సల్స్‌తో పోరాడిన ఎంతో మంది అధికారులు ఉన్నారనీ, అంత కంటే ఈయన ఎక్కువేం చేశారని వ్యాఖ్యానించారు. హైడ్రా కమిషనర్ తీరు పని తక్కువ పబ్లిసిటీ ఎక్కువ అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. సాధారణంగా పొలిటీషియన్లు తక్కువ పని చేసి ఎక్కువ పబ్లిసిటీ కోరుకుంటున్నారనీ, రంగనాథ్ వ్యవహారం కూడా ఇదే విధంగా ఉందని విమర్శించారు. సీఎం రేవంత్ ఆయనకు ఎమ్మెల్సీ, రాజ్యసభ మెంబర్ వంటి పదవులు ఇస్తామని చెప్పినట్టుగా ఉందనీ, అందుకే ఆయన ఇప్పటి నుంచే కాంగ్రెస్ నాయకుడిలా వ్యవహరిస్తూ కామెంట్లు చేస్తున్నారని విమర్శించారు. రంగనాథ్ వృత్తిలో భాగంగా అవసరమైతేనే మీడియాతో మాట్లాడాలి, కానీ ఆయన తన ఇమేజ్ ప్రమోషన్ కోసం అదే పనిగా ఇంటర్వ్యూలు ఇస్తున్నారని చెప్పారు. పాత బస్తీలోని సల్కం చెరువుల ఆక్రమణలను కూల్చాకే మిగతా అక్రమ కట్టడాలను కూల్చాలని సవాల్ విసిరారు. సల్కం చెరువులో ఒవైసీ భవనాలకు కావాలనే సమయం ఇస్తున్నారని ఆరోపించారు. ఒకవర్గం వారినే లక్ష్యంగా చేసుకుని మిగతా వారిని రక్షిస్తున్నారని విమర్శించారు. ఎంఐఎంకు భయపడి సీఎం రేవంత్‌రెడ్డి పాత బస్తీ వైపు చూడటం లేదని ఆరోపించారు. ప్రజానాయకుడు బండి సంజయ్‌ను అరెస్ట్ చేసి అప్పట్లో ఇలాగే రంగానాథ్ పబ్లిసిటీ చేసుకున్నారని గుర్తు చేశారు. సీఎం ఇచ్చే ప్రమోషన్, లేకుంటే రాజకీయ పదవి కోసమే ఆయన తాపత్రయ పడుతున్నారని విమర్శించారు. మాజీ ఐఏఎస్ అధికారి వెంకట్రామ్ రెడ్డి కూడా ఇలాగే వ్యవహరించి, ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్సీ అయ్యారని గుర్తు చేశారు.

దేవాదులతో అదనపు ఆయకట్టు 89,312 ఎకరాలు సాగులోకి

- తుది దశకు ఫేజ్-3 పనులు
- 2947 ఎకరాల భూసేకరణకు గ్రీన్ సిగ్నల్
- నేడు పంపింగ్ స్టేషన్ దగ్గర మంత్రుల సమీక్ష

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

దేవాదుల ఎత్తిపోతల పథకం పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరందించేందుకు ప్రయత్నిస్తున్నది. ఈమేరకు నీటిపారుదల శాఖ పనులను వేగవంతం చేసింది. మొత్తం మూడు దశల్లో దేవాదుల నిర్మాణం పూర్తి చేయాలన్న ప్రణాళికతో శ్రీకారం చుట్టిన ఈ ప్రాజెక్టులో ఇప్పటికే భూసేకరణతో సహా 91శాతం పనులు పూర్తయ్యాయి. వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ, సూర్యాపేట, యాదాద్రి-భువనగిరి జిల్లాలకు ప్రయోజనం చేకూరనుంది. మిగిలిన పనులు పూర్తి చేసి 2025 మార్చి నాటికి 89312 ఎకరాల కొత్త ఆయకట్టును సాగులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. అందులో భాగంగా ఈ నెల 30న రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రాజెక్టు పురోగతిపై దేవాదుల ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వద్ద నీటిపారుదల శాఖాధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. అలాగే జిల్లా ఇన్‌చార్జీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో సహా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు కొండా సురేఖ, (ధనసరి అనసూయ) సీతక్కతో పాటు రాజ్యసభ, లోక్‌సభ, శాసనమండలి, శాసనసభ్యులు పాల్గొననున్నారు. 2004-2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6016 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించిన ఈ ప్రాజెక్టును కాలక్రమంలో ఫేజ్-2, ఫేజ్-3 లుగా విస్తరించడంతో రూ. 17,500 కోట్లకు పెరిగింది. ఇప్పటి వరకు రూ. 14,188 కోట్ల ఖర్చుతో ప్రాజెక్టు నిర్మాణం పనులు తుదిదశకు చేరుకున్నాయని అధికారులు చెబుతున్నారు.

మొత్తం భూసేకరణ 33,224 ఎకరాలుగా నిర్ణయించగా ఇప్పటివరకు 30,268 ఎకరాలను సేకరించారు. మరో 2957 ఎకరాల భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొదటి దశలో మూడు రిజర్వాయర్లు, నాలుగు పంపుహౌజ్‌ల ద్వారా 1.24 లక్షల ఎకరాల ఆయకట్టుకు 350 క్యూసెక్కుల నీరందించారు. అదేవిధంగా రెండో దశలో తొమ్మిది రిజర్వాయర్లు, ఏడు పంపు హౌజ్‌ల ద్వారా 1.93 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు సరఫరా చేసినట్టు అధికారిక సమాచారం.

మూడో దశ పనులు చివరలో ఉండటంతో 2.40 లక్షల ఎకరాల ఆయకట్టుకు 10 పంపు హౌజ్‌ల ద్వారా 1750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మల్టీ స్టోరేజి ఎత్తిపోతల పథకంగా పేరొందిన ఈ ప్రాజెక్టులో గోదావరి నీటి మట్టం నుంచి 469 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయనున్నారు. మొత్తం 39.16 టీఎంసీల నీటిని ప్రతియేటా 170 రోజులు ఎత్తిపోసే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఐదు కొత్త చెరువుల నిర్మాణంతో సహా తొమ్మిది చెరువుల పునరుద్ధరణ జరుగుతున్నది. మరో మూడు కొత్త చెరువుల నిర్మాణపనులు ముగింపుదశలో ఉన్నట్టు సమాచారం.

క్రిస్పీ ఫ్రైడ్ చికెన్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హైదరాబాద్ : దక్షిణ భారత మార్కెట్ కోసం ఫ్రైడ్ చికెన్ పోర్ట్ఫోలియోను బలోపేతం చేయడానికి వ్యూహాత్మక చర్యగా, వెస్ట్ లైఫ్ ఫుడ్ వరల్డ్ యాజమాన్యంలోని, నిర్వహించబడుతున్న మెక్డొనాల్డ్స్ ఇండియా (డబ్ల్యు అండ్ ఎస్), క్రిస్పీ ఫ్రైడ్ చికెన్ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ ప్రయత్నానికి ఉత్సాహాన్ని జోడిస్తూ, మెక్డొనాల్డ్స్ ఇండియా ఇప్పుడు ప్రఖ్యాత కన్నడ సినీ నటుడు కిచ్చా సుదీప్ ను తమ కొత్త ప్రచార చిత్రం - లెట్ ది క్రంచ్ టేకోవర్ కు ముఖచిత్రంగా చేర్చుకుంది. ఈసందర్భంగా మెక్డొనాల్డ్స్ ఇండియా (డబ్ల్యు అండ్ ఎస్) చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అరవింద్ ఆర్.పి.మాట్లాడుతూ... మెక్డొనాల్డ్స్ వద్ద తాము దక్షిణాది మార్కెట్లలో తమ కస్టమర్లకు వివిధ రకాల చికెన్ ఉత్పత్తులను అందించడానికి తాము తమ మెనూ పోర్ట్ఫోలియోను నిరంతరం బలోపేతం చేస్తున్నామన్నారు. తమ కొత్త క్రిస్పీ ఫ్రైడ్ చికెన్ క్యాంపెయిన్ లో కిచ్చా సుదీప్ కనిపించటం ఈ వ్యూహానికి నిదర్శనమన్నారు. అతనితో తమ భాగస్వామ్యం మరింతగా అభిమానులకు చేరువ కావటం సాధ్యమవుతుందన్నారు. కిచ్చా సుదీప్ మాట్లాడుతూ... మెక్డొనాల్డ్స్ ఇండియా (డబ్ల్యు అండ్ ఎస్) కొత్త క్రిస్పీ ఫ్రైడ్ చికెన్ని ఆవిష్కరించటం కోసం వారితో భాగస్వామ్యం చేసుకోవడం పట్ల సంతోషంగా వున్నానన్నారు. ఈ కొత్త ఆఫర్లో క్రంచ్ అండ్ ఫ్లేవర్ సారాన్ని బ్రాండ్ నిజంగా సంగ్రహించడం చూసి సంతోషిస్తున్నానన్నారు.

స్టోర్‌కి రండి.. పరుపు ఉచితంగా పట్టుకెళ్లండి

నవతెలంగాణ-హైదరాబాద్ : నిద్ర సుఖం ఎరగదు అని అంటారు కానీ, ఇప్పుడున్న ఒత్తిళ్లకు సుఖం లేకపోతే నిద్ర పోయే అవకాశాలు తక్కువే. అందరూ సుఖ నిద్ర కోసం పరుపులు కొనలేరు. ఇలాంటి వారికోసం తాము ఉచితంగా పరుపులు అందిస్తామని ది స్లీప్ కంపెనీ (టీఎస్సీ) ముందుకు వచ్చింది. హైదరాబాద్లో ఈనెల 31వ తేదీన జూబ్లీహిల్స్, కోకాపేట్, కొండాపూర్, కారా?నాలలో ఉన్న తమ స్టోర్లకు వస్తే ఈ పరుపులు ఇస్తామని నిర్వాహకులు తెలిపారు. మొదట వచ్చిన వారికి, మొదటి ప్రాతిపదికన రూ.25 లక్షల విలువైన 100 ఉచిత పరుపులను 100 మందికి బహుమతిగా అందిస్తామని స్లీప్ కంపెనీ కో ఫౌండర్ ప్రియాంక సలోట్ తెలిపారు. దేశంలో తమ 100వ స్టోర్ల ఏర్పాటు పూర్తయిన సందర్భంగా హైదరాబాద్ పాటు, ముంబై, చెన్నై, ఢిల్లీలో ఈ ఆఫర్ తీసుకువచ్చామని, ప్రతి నగరంలోనూ 100 చొప్పున పరుపులు అందించనున్నామ ని తెలిపారు.